నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 8 డిసెంబర్ 2024 | పేజీలు 12

# సప్తవర్ణ శోభితం పద్మావతి అమ్మవారి పుష్పయాగం

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం అమ్మవారి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం నేత్ర పర్వంగా జరిగింది.



**వేడుకగా స్నపన తిరుమంజనం...** ఇందులో భాగంగా ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు చందనంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. పుష్పయాగం సందర్భంగా టీటీడీ ఉద్యానవన శాఖకు దాతలు సమర్పించిన 4టన్నుల పుష్పాలు అమ్మవారి పుష్పయాగానికి వినియోగించారు. ఇందులో 2టన్నులు తమిళనాడు, ఒక టన్ను ఆంధ్రప్రదేశ్, ఒక టన్ను కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు అందించారు.

**వైభవంగా పుష్పాల ఊరేగింపు...** మధ్యాహ్నం 1.30 గంటలకు ఆస్థానమండపం నుండి పుష్పాలు, పత్రాలను అధికారులు, భక్తులు ఆలయ నాలుగు మాడవీధులలో ఊరేగింపుగా పద్మావతి అమ్మవారి ఆలయంలోనికి తీసుకెళ్లారు. సాయంత్రం 5 నుంచి రాత్రి మిగతా 8లో

# విద్యా రంగంలో నూతన శకానికి ప్రభుత్వం నాంది

**విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకం..**
**విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లక్ష్యం**
**పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని పి.కొత్తకోట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం ఉదయం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ మెగా పిటిఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీటింగ్)కు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. వీరికి జిల్లా అధికారులు, మండల నాయకులు, ఉపాధ్యాయులు దుశ్శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పి.కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలను జిల్లా కలెక్టర్‌తో కలిసి స్థానిక శాసనసభ్యులు మురళీమోహన్ పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో మంచి పాఠశాలలతో పాటు, మానసిక, శారీరక అభివృద్ధికి తల్లిదండ్రుల దృష్టి అవసరమని గుర్తు చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగానే విద్యా రంగంలో నూతనశకాని ప్రభుత్వం నాంది పలికిందన్నారు. పిల్లల అవసరాలకు అనుగుణంగా అన్ని విధాల వసతులు కల్పిస్తున్నదని చెప్పారు. అయితే విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని, దీనిపై అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రభుత్వం జవాబుదారీతనం కలిగి ఉంది అనేందుకు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉదాహరణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసి ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తు న్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, సీనియర్ నాయకులు బాబురావు, కొత్తకొత్త సర్పంచ్ పద్మజ రాణి,ప్రధాన ఉపాధ్యాయులు గోపి, మండల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అందరివాడు దార్ల రాజేంద్రుడు



**కరుడుగట్టిన టీడీపీ సైనికుడు..**
**నిఖార్సైన టీడీపీ నేత**
**పార్టీలకతీతంగా అభిమాన గణం**
**ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం**
**2013 నుంచి తెలుగుదేశం పార్టీకి నమ్మిన బంటు**
**నాయుడుపేట కేంద్రంగా ఊపిరిలూదిన నేత**
**నాయుడుపేట రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన దార్ల రాజేంద్ర**
**కేసులు, నిర్బంధాలను ధిక్కరించిన వ్యక్తిత్వం**
**సూళ్లూరుపేట నుంచి నాయుడుపేట దాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం**
**టీడీపీ గెలుపు కోసం పోరాడినవ్యక్తి**
**యువతకు ఆదర్శంగా నిలుస్తూ గుండెల్లో గూడు కట్టుకుంటున్న నేత**
**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గెలుపులో కీలకంగా పనిచేసిన నేత**
**దార్ల రాజేంద్రపై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం.**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** దార్ల రాజేంద్ర ..ఓ విలక్షణ నేత. పార్టీలకు అతీతంగా అభిమాన గణం, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం మెండుగా ఉన్న లీడర్. అందరివాడుగా, అజాత శత్రువుగా సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉవ్వెత్తున ఎగిసిన తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి అధికారంలోకి వచ్చేవరకు ఊపిరులూదిన అతికొద్ది మంది నేతల్లో ఆయన ప్రముఖులు. నమ్మిన సిద్ధాంతం కోసం తెగించి కొట్లాడే నైజం.. నమ్ముకున్న వాళ్ల కోసం అవమానాలనూ నవ్వుతూ స్వీకరించే వ్యక్తిత్వం ఆయన సొంతం. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న తప్పటడుగువేయలేదు, ప్రలోభాలకు లొంగలేదు. రాజకీయంగా ఒడిదొడుకులు ఎదురైనా కలబడి నిలబడ్డారు. కళ్ళ ముందు ఎన్నో అవకాశాలు కనిపిస్తున్నా, తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని దానితోనే ప్రయాణం సాగిస్తున్నారు. తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నాయకత్వంలో నిఖార్సైనకరడుగట్టిన టిడిపి సైనికుడు నడుస్తున్నారు. ప్రజలపై స్వారీ చేయడానికి రాజకీయాలు కాదని, సేవ చేయడానికేనన్న సిద్ధాంతాన్ని మిగతా 2లో

# నో "డ్రగ్స్" సురక్షితంగా ఉండండి..

**డ్రగ్స్‌కు నో చెప్పండి**
**విద్యార్థులకు పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** "మాదకద్రవ్యాలు వద్దు బ్రో" అనే నినాదంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లను ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని, డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మహిళా భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు మాదక ద్రవ్యాలు వద్దు బ్రో అనే నినాదంతో ముఖ్యంగా పాఠశాల పిల్లలు మాదక ద్రవ్యాలు వైపు వెళ్లకూడదు అనే ఆలోచనతో చేపట్టిన కార్యక్రమంమంగళం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాల్గొని కొన్ని విలువైన సూచనలు పాఠశాల పిల్లలకు ఇచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు వేయాలని, మధు వైపు కాదని అవసరాలకు వచ్చిన మొబైల్ ఫోన్, అదే మన జీవితాన్ని నాశనం చేసిందని, ఇది చాలా బాధాకరమని అన్నారు. మనమందరం కలిసి మాదక ద్రవ్య రహిత జిల్లాగా, రాష్ట్రంగా మన సమాజం కోసం నడుంబిగించకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదని, ఇది నెరవేరాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారం చాలా ముఖ్యమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఒక పోలీసుగా భావించి మాదక ద్రవ్యాలపై యుద్ధం చేయాలన్నారు. ఇప్పుడు మన పిల్లల్ని మనం కాపాడుకోకపోతే రేపటికి మనం మన పిల్లల్ని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పిల్లలు కూడా ఒక్క క్షణం ఆలోచించి బడికి మనం ఎందుకు వచ్చాం, మన ఆశయాలు మిగతా 2లో




# చంద్రబాబును విమర్శించే స్థాయి విజయసాయి రెడ్డికెక్కడిది

**అవినీతి పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేశారు**
**విజయ సాయి రెడ్డిని అరెస్టు చేయాలి**
**చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్**

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ఆదరించి అధికారాన్ని అందించిన ఆంధ్ర రాష్ట్రాన్ని గత ప్రభుత్వంలో సర్వనాశనం చేసిన ఘనత గత పాలకులకే దక్కిందని అలాంటి పాలనలో ఎంపీగా ఎన్నికై అలాంటి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన విజయ్‌సాయి రెడ్డి తమ పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏక వచనంతో సంబోధిస్తూ 2028 వరకు బతికి ఉంటే అధికారంలోకి వచ్చి అరెస్టు చేస్తామని వైసిపి ఎంపీ విజయసాయి రెడ్డి చెప్పడం యావత్ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. తమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అరాచకమే హద్దుగా గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని



రావణ రాష్ట్రంగా మార్చిన వైకాపా ఇప్పుడు రామ రాజ్యాన్ని తలపించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించడం తెలుగుదేశం పార్టీ సహించదని ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబు నాయుడును అరెస్టు చేస్తాం లోపల వేస్తాం అనే మాటలు చూస్తే ఆయనలో కుట్ర కోణముందని భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు మిగతా 2లో

## చంద్రబాబును విమర్శించే స్థాయి విజయసాయి రెడ్డికెక్కడిది

(మొదటిపేజీ తరువాయి)

తరిమి కొట్టిన బుద్ధి తెచ్చుకోకుండా ఇప్పటికీ క్రిమినల్ లాంటి ఆలోచనలతో తమ నాయకుడిని బెదిరింపులకు గురి చేయడం బట్టి చూస్తే తమ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుకి ప్రాణహాని ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం విజయసాయిరెడ్డి చేసిన బహిరంగ విమర్శపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే డిజిపి విజయ్ సాయి రెడ్డి పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించే విధంగా కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్టు చేస్తాం లోపల వేస్తాం అవసరమైతే చంపేందుకు సిద్ధమనే రీతిలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పడం పై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను దృష్టిలో ఉంచుకొని తక్షణం విజయ్ సాయి రెడ్డి పై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ బిజెపిని కోరారు.

## వేంకటేశ్వర స్తోత్రం ఆడియో ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వేంకటేశ్వర స్తోత్రం ఆడియో ఆల్బమ్‌ను శుక్రవారం సాయంత్రం తిరుమలలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. బాల గాయని నియార నాగ సుంకరినేని ఈ పాటను ఆలపించింది. ఈ పాటకు నిటార నాగ సుంకరినేని అనే చిన్నారి వాద్య సహకారం అందించింది. ఈ ఆల్బమ్‌కు



డాక్టర్ కె.స్వరూపా సంగీత సమర్పకులుగా వ్యవహరించారు. శ్రావ్యమైన సంగీతంతో పాటను మధురంగా గానం చేశారని చిన్నారులను టీటీడీ చైర్మన్ అభినందించారు. మరిన్ని పాటలతో తన గానామృతాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని రవీంద్ర నాథ్, గాయని తల్లిదండ్రులు డాక్టర్ నిష్మాసుంకరినేని, డాక్టర్ నిఖిల్ సుంకరినేని పాల్గొన్నారు.

## 30 నూతన ట్రాక్టర్లు మంజూరు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** గత వైసిపి పాలనలో అభివృద్ధి ఎరుగని పంచాయతీలు,



కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అందులో భాగంగా చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని పంచాయతీల అభివృద్ధికి 30 ట్రాక్టర్లను శనివారం మంజూరు చేశారు. మొదటగా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పుదిపట్ల గ్రామ పంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా 7 లక్షల రూపాయలతో మహేంద్ర ట్రాక్టర్ ను సర్పంచ్ బడి సుధా యాదవ్, పంచాయతీ అధికారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా ట్రాక్టర్ను నడిపిన అనంతరం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో పంచాయతీలలో నిధులు లేక తీవ్ర ఇబ్బంది పడ్డారని.. కనీసం మరమ్మత్తులు నోచుకోలేక ట్రాక్టర్లును మూలన పడేసారన్నారు. ఐతే కూటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సెరవేగంగా పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ కొత్త ట్రాక్టర్లను అందించిందనీ పంచాయతీల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తుందని అన్నారు. దీనితో సర్పంచులు ప్రభుత్వానికి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

**పలమనేరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పోలీస్ రామ్మూర్తి ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వబాలుర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేర్ పట్టణానికి చెందిన చిదంబరం శెట్టి వారి తండ్రి జ్ఞాపకార్థంగా కుమారుడు రిక్రియేషన్ క్లబ్ ఉపాధ్యక్షులు చిదంబరం బాబు ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన వారికి మొదటి బహుమతి 2వేలు రూపాయలు చొప్పునవిద్యార్థులకు అందించారు. వచ్చిన వక్తలు చిత్తూరు డివైఈవో మౌలా హాజరై మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతోమెలగాలని సూచించారు. అందరూ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం పోలీసు రామ్మూర్తి మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తు గురించి చక్కగా వివరించారు. నేటి యువతమంచి మార్గంలో పయనించాలన్నారు. అనంతరం ఏపీఎంఎఫ్ మీడియా ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఏరుగుత్తి బాలాజీ యాదవ్ మాట్లాడుతూ..... విద్యార్థులు బాగా చదువుకునే ఉన్నత చదువులకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఏపీ ఎమ్ ఎఫ్ మీడియా ఫెడరేషన్ ద్వారా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 2 వేల రూపాయలను బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో చిదంబరం బాబు,ఏపీ ఎంఎఫ్ మీడియా ఫెడరేషన్ జిల్లా ట్రెజరర్ ఎల్ సుబ్రహ్మణ్యం,ఏపీ ఎంఎఫ్ స్టేట్ ఉపాధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, నగేష్, డాక్టర్ వాసుదేవన్,ప్రిన్సిపాల్ కన్నయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అందరివాడు... దార్ల రాజేంద్రుడు

(మొదటిపేజీ తరువాయి)

గట్టిగా నమ్మారు. కూటమి విజయం చిరకాల స్వప్నం నెర వేరిందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అండ, జనం ఆశీస్సులతో పార్టీ కోసం ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని పార్టీ కోసమే పనిచేయడం సంతోషంగా ఉందని ధీమాతో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలం నుంచి కూటమి విజయం దాకా సాగించిన తెలుగు దేశం పార్టీని నిఖార్సైన కరడుగట్టిన టిడిపి సైనికుడు దార్ల రాజేంద్ర స్ఫూర్తిదాయక ప్రస్తానంపై "నేటి దినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం మృధు స్వభావి.. స్నేహ శీలి.. నిబద్ధతకు నిలువెత్తు రూపం.. ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యం.. అభివృద్ధి వైపే ఆయన పయనం.. ఆయన గమ్యం, గమనం ఒక్కటే.. ప్రగతి.. ప్రజా ఏజెండా తప్పా.. ఆయనకు వ్యక్తిగత ఏజెండాలు ఉండవు.. అభివృద్ధి కోసం ఎన్ని మెట్లు అయినా.. ఎక్కుతారు. ఎంతకైనా దిగుతారు. ప్రజాసేవ చేయాలనే స్వార్థమే.. కానీ తన కోసం సంపాదించుకోవాలన్న ఆరాటం మచ్చుకైనా కనిపించదు.. సాధారణంగా రాజకీయ నాయకులంటేనే రూ.కోట్లు కూడబెట్టుకుంటారనే అపవాదు ఉంది. కానీ, ఈయన మాత్రం అందుకు భిన్నం.. విలక్షణ, విజన్ ఉన్న నేతగా.. అనూహ్య రీతిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి కరుడుగట్టిన టిడిపి నేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎన్నో కష్టసుఖాలను అవమానాలను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగి ప్రజలకు ఆయన సుపరిచితుడు. ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. పార్టీ కష్ట కాలం నుంచి నేటి విజయం వరకు పార్టీని నమ్ముకుని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అడుగుజాడల్లో నడుస్తూ మండల స్థాయి నుంచి తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ స్థాయికి ఎదిగారు. పార్టీలో చేరినప్పటి ఎన్నో ఇబ్బందులకు గురై ఎన్నో అక్రమ కేసులకు బలై కేసులకు భయపడకుండా పార్టీని నమ్ముకుని ఇప్పటివరకు ప్రయాణం సాగిస్తున్నారు. ఏది ఏమైనా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే ఇలాంటి కరుడుగట్టిన టిడిపి నేత దార్ల రాజేంద్ర ఇలాంటి నాయకులకు పార్టీ గుర్తించి మంచి పదవులు అందజేస్తే మంచి గుర్తింపు సూళ్లూరుపేట నియోజక వర్గ ప్రజల మనసులో మాట. ఏది ఏమైనా టిడిపి కరుడు గట్టిన నేత దార్ల రాజేంద్రకు మంచి పదవి రావాలని ఆశిద్దాం.

## నో "డ్రగ్స్" సురక్షితంగా ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

ఏంటి మన గమ్యం ఎటు వైపు అనే ఆలోచనతో ఇప్పటి నుండే క్రమశిక్షణతో భవిష్యత్తు వైపు అడుగు వేయాలన్నారు. విద్యార్థులకు తెలిసిన వారు ఎవరైనా వ్యసనంతో పోరాడుతున్నట్లయితే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు లేదా పోలీస్ వారికి తెలపండి.. మన సమాజాన్ని మనం రక్షించుకోవడం మన బాధ్యత అని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ సమగ్ర ప్రచారాన్ని కూడా ప్రారంభించింది, పెట్రోలింగ్ నిఘా పెంచి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలను, పౌరులను పోలీస్ వారు కోరేది ఒక్కటే అనుమానాస్పద కార్యకలాపాలు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన సంఘటనలను అరికట్టడానికి.. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించేందుకు మా ప్రయత్నాలకు ప్రజల మద్దతు ఎంతైనా అవసరం. మీకు ఏదైనా సమాచారం ఉంటే లేదా సహాయం కావాలంటే.. దయచేసి మా హెల్ప్‌లైన్‌ని నెంబర్లను 112/80999 99977/1972లను సంప్రదించాలన్నారు. లి. కలిసి నడుద్దాం సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకుందాం మని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు మీరు ఏదైనా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని మంచి భవిష్యత్తు కోసం ముందుకెళితేనే తల్లిదండ్రులకు మరియు సమాజంలో మీకు ఒక మంచి గుర్తింపు ఉంటుంది, మీరు బాగుండడమే కాకుండా సమాజం కూడా బాగుంటుంది. ఇది దృష్టిలో ఉంచుకొని అందరూ లక్ష్యం వైపు ముందుకెళ్లాలని కోరుకుంటున్నా



న్నారు. ఈరోజు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రమాదకరమైంది ఒకటి డ్రగ్స్, రెండోది ప్రతి ఒక్కరి ఇంట్లో సెల్ ఫోన్ ఉంటుంది. ఇది చిన్నప్పుడు ఆడుకోవడానికి పిల్లలకు ఇవ్వడం మొదలెట్టి అది ఈరోజు ఉన్న పరిస్థితుల్లో చాలా ఇబ్బందికరంగా మారింది. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ యూట్యూబ్, స్నాప్ చాట్, ఇవన్నీ పూర్తిగా నాశనం చేయడమే కాక వేరే వ్యసనాలకు బానిస అయ్యే విధంగా చేస్తున్నాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల యొక్క నడవడికను గుర్తించి మొదట్లోనే ఇలా లేకుండా చేస్తే పిల్లలు యొక్క భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ యొక్క డ్రగ్స్ ను పూర్తిగా పారదోలాలి అదేవిధంగా సైబర్ క్రైమ్ నుండి కూడా మనం రక్షించుకోవాలి, కొత్తగా వచ్చే టెక్నాలజీని వాడుకోవాలి అది కూడా మన అభివృద్ధి గురించి వాడుకోవాలి తప్ప అది మన అభివృద్ధికి ఆటంకం కాకూడదు. అది మీరు ముఖ్యంగా గ్రహించాలి దానిని మీరందరూ ఆచరిస్తారని తల్లిదండ్రులు కూడా ఆలోచిస్తారని మీ అందరికీ తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ బి.హేమంత్, అడిషనల్ ఎస్పీ రవిమనోహ రాచారి శాంతి భద్రత, డి.ఎస్.పిలు గిరిధర ఎస్‌బి, ప్రసాద్ చంద్రగిరి, సి.ఐలు విక్రమ్ యస్.బి, సునీల్ తిరుచానూరు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు

**ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం: కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మెరుగు పరుస్తోందని అందులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్ టీచర్ సమావేశాలను నిర్వహిస్తోందని, తల్లిదండ్రులకు వారి పిల్లలు విద్యా స్థాయి పట్ల, ఆసక్తులు పట్ల, ఆరోగ్యం పట్ల ఈ సమావేశాల్లో టీచర్లు అవగాహన కల్పించి ఒక మంచి వాతావరణం ఏర్పాటుతో వారి పిల్లల విద్యా పురోగతికి బంగారు బాటలు వేసే కార్యక్రమం ఇది అని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. శనివారం శ్రీకాళహస్తి నియోజక వర్గం శ్రీకాళహస్తి మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ సమావేశంలో జిల్లా కలెక్టర్. ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి తదితర సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని ముందుగా సరస్వతి దేవిని పూజించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా నేడు మన రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం పెద్ద ఎత్తున స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్. అన్ని గురుకుల పాఠశాలలలో నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. ఈ ముఖ్య కార్యక్రమ రూపకల్పన ఆలోచన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేశారని, ఇది ఒక విశిష్ట కార్యక్రమన్నారు. విద్యార్థులు చదువు పట్ల, ఆరోగ్యం, ఆసక్తుల పట్ల అవగాహన కొరకు పాఠశాల గురువులతో తల్లిదండ్రుల భాగ స్వామ్యం ఎంతో అవసరం అని తెలిపారు. విద్యార్థులు విద్యా పురోగతి, వారి చర్యలు, వివరాలు తల్లిదండ్రులతో గురువులు, గురువులతో తల్లిదండ్రులు విద్యార్థుల




యాక్టివిటీ, విద్యా పురోగతిపై వివరాలు పంచుకోవాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను బయటకు వెలికి తీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. క్రమం తప్పకుండా పేరెంట్ టీచర్ సమావేశాలకు హాజరు కావాలని, తద్వారా విద్యార్దిని విద్యార్దులు వారి విద్యలో సబ్జెక్ట్ నందు, ఎక్స్ట్రా కరిక్యులర్ ఆక్టివిటీ నందు పురోగతి వంటి వాటిపై తల్లిదండ్రులకు ఒక అవగాహన వస్తుందని తెలిపారు. స్టేషన్ హౌస్ అధికారి రవి నాయక్ సైబర్ క్రైమ్‌పై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తర్వాత ప్రభుత్వ మెనూ ప్రకారం డొక్కా సీతమ్మ బడి భోజన పథకం మేరకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, డిఎ హెచ్‌ఓ శ్రీహరి, ఎంపిడిఓ రఫిక్, ఎంఈఓ భువనేశ్వరి, సిడిపిఓ శ్రీకాళహస్తి, పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష, సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు పరిష్కారం

**డక్కిలి, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని పెదయాసముద్రం గ్రామంలో రెండవ రోజు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. పలు సమస్యలపై గ్రామస్తులు అధికారులకు అర్జీలు అందచేశారు.. ముఖ్యంగా భూ సమ్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోనేందుకు ఈ సదస్సులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూ సమస్యలను అక్కడి కక్కెడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రికార్డులు సక్రంగా ఉంటే అక్కడి కక్కడే ముటేషన్ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి నాగార్జన సాగర్ తోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గోన్నారు.




## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన ఉండాలి

**కోట జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్**



**వాకాడు, మేజర్ న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోట జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ అన్నారు. వాకాడులో బీసీ కాలనీలో శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ మాట్లాడుతూ గ్రామాల్లో తగాదాలు, ఆస్తులు, ట్రాఫిక్ సమస్యలు, భార్యాభర్త గొడవలు, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అనేక సమస్యల మీద చట్టాలు న్యాయాలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు సబ్ఇన్స్పెక్టర్ నాగబాబు, న్యాయవాదులు మోహన్, రమణయ్య, దాసరి అశోక్ కాంబ్లె, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఆహ్వానించిన పొన్నారావు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం ప్రాథమిక పాఠశాల శ్రీనివాసపురం తల్లి దండ్రులు ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ మండలం అధ్యక్షులు పోన్నా రావు తల్లిదండ్రులను సాదరంగా ఆహ్వానించి పిల్లలు ప్రగతి నివేదికలు ఇచ్చారు. సందర్భంగా ముగ్గుల పోటీలో విజేతలకు పొన్నారావు చేతులు మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి ప్రధానం చేశారు. పిల్లలను బావి తరాలకు పౌరులుగా తీర్చిదికార్యాలని సూచించడం జరిగింది. శ్రీదేవి. చైర్మెన్ శాంతి. తేజ. సుబ్బలక్ష్మి. హరిత. తల్లిదండ్రులు హాజరయ్యారు.



## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కమిటీ సమావేశం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటకనమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ పార్వతి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) అన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య బలోపేతానికి తీసుకుంటున్న నిర్ణయాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను భాగస్వామ్యులు చేయడమే ఈ కార్యక్రమం. మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ కలిసిమెలిసి చదువుకోవాలాన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాపరం గా ప్రవర్తన పరంగా ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకోవాలన్నారు. తోటకనమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ లేనందువలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి రావడంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే మంజూరుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగిందని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి, మండలపార్టీ అధ్యక్షుడు రంగనాథ్, ఎఫ్‌బిఓ శేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పాఠశాల అభివృద్ధి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని మండలవిద్యాశాఖ అధికారి-2 భాస్కర్ నాయుడు అన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణ మధ్య మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం పండుగ వాతావరణ మధ్య నిర్వహించారు. మెగా పేరెంట్స్, టీచర్స్, విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో పాఠశాల చైర్మన్ కే జ్ఞాన ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గన్నారు. వారు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో చేపట్టిన ఈకార్యక్రమం అత్యంతఆనందదాయకమన్నారుచదువే మీకు ఏకైక లక్ష్యం కావాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల బోధన పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలు, మహిళా భద్రత, రోడ్డు భద్రత, ఇంటి భద్రతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పండువలా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**చిట్టమూరులో హాజరైన గూడూరు సబ్ కలెక్టర్ రవీంద్ర మీనా**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పాఠశాలల బలోపేతం, సమస్యల పరిష్కారం, విద్యార్థి వికాసానికి ఆత్మీయ వారధిగా ఉండాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చిట్టమూరులో ఎంఈఓలు కెవి.ప్రసాద్, బివికృష్ణయ్యల ఆధ్వర్యంలో కార్యక్రమాలను పండువలా నిర్వహించారు. ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో శనివారం తొలిసారిగా మండలంలో ఒకేసారి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో రాజకీయాల కతీతంగా మెగా పేరెంట్-టీచర్ సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణపై తల్లిదండ్రులకు వివరించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి సమస్యలు, అభ్యసనా సామర్థ్యం, క్రీడలు, కళలు పట్ల ఆసక్తి, ఆయా అంశాల్లో పరిణితి సాధించేలా ప్రోత్సహించేందుకు చేపట్టాల్సిన వాటిపై చర్చించారు. విద్యనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రు లను పాఠశాలలకు దగ్గర చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ఆఎ ్వార్ వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రాంగణాలను రంగ వల్లులతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మధ్యాహ్నం పసందైన విందుతో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన చిట్టమూరు గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా పాల్గొనగా, మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలకు మండలస్థాయి అధికారులు, ప్రాథమిక పాఠశాలలకు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను విజయవంతం చేసిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఎంఈఓలు ప్రసాద్, కృష్ణయ్యలు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.






## విద్యార్థుల భవిషత్‌కు ఉపాధ్యాయులు బాటలు వేయాలి

డక్కిలి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిషత్కు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఎండీవో గుణశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని స్థానిక బాలయోగి బాలికల గురు కుల పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి దండ్రులు, ఉపాద్యా యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండీవో గుణశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపా విద్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల భవిషత్కు బంగారు బాటలు వేయాలన్నారు. తరుచూ ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు సరైన మార్గంలో నడవడం జరుగుతుందన్నారు. అంతే గాక తమ పిల్లల విద్యాప్రమాణలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవ డం ద్వారా తమ పిల్లపై వారికి మరింత బాధ్యత పెరుగుతుంద న్నారు. ఉదయం తరగతి గదుల్లో తమ పిల్లలతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు కూర్చొని విద్యా ప్రమాణాలు, వసతులు, భోజనం తదితర అంశాలను తెలుసుకొన్నారు. అనతంరం సమావేశం నిర్వ హించి మధ్యాహ్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహపంక్తిభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ నాగమణి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభావతి, ఎంఇవోలు వెంకటేశ్వర్లు, జగదీష్ బాబు, విద్యాకమిటి చైర్మన్లు వెంకటరమణారెడ్డి, సర్వేపల్లి రత్నయ్య, నాయకులు డక్కిలి చంద్రారెడ్డి, వెంకటాద్రి వున్నారు.



## విద్యాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రాష్ట ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విచ్చేసి పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకట సుబ్బమ్మ, పాఠశాల ఎస్ఎంసి అధ్యక్షులు రేవతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. సుగుణమ్మ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బమ్మ ప్రభుత్వం ఆశయాలను వివరించారు. ఎస్ఐ రత్నమాల విద్యార్థులు సైబర్ నేరాలపై జాగ్రత్తలను తెలియజేశారు. బయటవ్యక్తులుతో మాట్లాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. నాటకలలో ఏఎంసీ అధ్యక్షులు రేవతి లాయర్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమారి, వీజే పారిజాతం, సిద్ధమ్మ, పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ హేమలత, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, నాయకులు చుక్కలు దాము, ఆముదాల తులసి రామ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శిలాఫలకాలు ధ్వంసం చేయడం అనాగరిక చర్య

**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో దేవస్థానం నిర్మించిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం అనాగరిక చర్యగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఉన్నప్పుడు మా యొక్క పాలకమండలి ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అయితే అభివృద్ధి కార్యక్రమం జరిగినప్పుడు భవిష్యత్తు తరాలు తెలిసే విధంగా అక్కడ శిలాఫలకాలు ఏర్పాటు చేస్తాం శిలాఫలకాలు వ్యక్తికి సంబంధించింది కాదు వ్యవస్థకు సంబంధించిన అటువంటి శిలాఫలకాలు ప్రభుత్వాలు మారినప్పుడు అంతా ధ్వంసం చేసుకుంటూ పోతే అంతకన్నా అనాగరిక లేదు. అయితే శిలాఫలకాలు కుంబాభిషేకం జరిగింది. తర్వాత శిలాఫలకం పైన కుంభాభిషేకం నిర్వహించిన తేదీని తెలియజేస్తారు. లేదు ఒక విగ్రహం ఏర్పాటు చేసినప్పుడు ఏర్పాటు చేస్తారు. అటువంటి శిలాఫలకాలు మొదటిసారిగా శ్రీకాళహస్తిలో నంది సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేశారు. యొక్క విషయాన్ని దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హరహర తీర్థం వద్ద ఇంకా కుంభాభిషేకం జరగలేదు. అక్కడ ఉన్న శిలాఫలకం కూడా ధ్వంసం చేశారు అదేవిధంగా శివయ్య సర్కుల్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాని కూడా ధ్వంసం చేశారని తెలియజేశారు. ఈ మూడు ప్రాంతాల్లో ధ్వంసమైన శిలాఫలకాలు వెంటనే ఏర్పాటు చేసే విధంగా దేవస్థానం అధికారులను మీడియా ద్వారా కోరుకుంటున్నాను తెలియజేశారు. దేవస్థానం అధికారులు కూడా తెలియజేయడం విషయం ఏమిటంటే పరిపాలనలో ఒక భాగం అని తెలియజేశారు. అదేవిధంగా శిలాఫలకాలు దేవస్థానం ఆస్తి అని తెలియజేశారు. దేవస్థానం ఆస్తులను ధ్వంసం చేస్తూ ఉంటే దేవస్థానం అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని తెలియజేశారు. కచ్చితంగా ఆలయ అధికారులు ముఖ్యంగా దేవస్థానం ఈవో స్పందించి ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వెంటనే ఆ యొక్క ప్రాంతాల్లో ఉన్న శిలాఫలకాలును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలి

**-తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మంచి విద్యా వ్యవస్థతోనే మంచి సమాజం సాధ్యమవుతుందని దీనికోసం విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. పెద్దపంజాణి మండలం రాయలపేట ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే (పిటిఎం) పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ అని పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య బలోపేతానికి తీసుకుంటున్న



నిర్ణయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను భాగస్వామ్యులు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. తమ పిల్లలు విద్యా పరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో మరియు సమాజం పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తల్లిదండ్రులు తెలుసుకోవడానికి అర్థం చేసుకోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నూరు శాతం హాజరు, నూరు శాతం ఉత్తీర్ణత ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. రాయలపేట పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థి పవన్ కళ్యాణ్ గీసిన ఎమ్మెల్యే బొమ్మను ఆయనకు బహూకరించగా తన బొమ్మను గీసిన విద్యార్థిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఆనంద్, చలపతి, సుధాకర్ రెడ్డి,మురహర రెడ్డి, రోజాకృష్ణా రెడ్డి, ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ ప్రసన్న కుమార్, ఎంఈవోలు గోపాల్ రెడ్డి, తులసిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నమ్మతో పాటు, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రయ్య , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యనందించండి : కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో పాటు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి వారిని సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం బైరాగిపట్టెడ లోని మహాత్మాగాంధీ మునిసిపల్ స్కూల్‌లో మెగా తల్లిదండ్రుల సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి మాట్లాడుకోవడం వలన విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారన్నారు. అందుకోసమే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఈ పేరంట్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్న ప్రతిభను గుర్తించి ఆ దిశగా వారి అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్యను బోధించడం వల్ల వారు సమాజంలో పెద్దల పట్ల ఎలా నేర్చుకోవాలి తదితర విషయాలు తెలుసుకుంటారని అన్నారు. మగ పిల్లలైనా, ఆడ పిల్లలైనా ఎవరికి వారు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కర్నూల్ సమీపంలో ఒక చిన్నారికి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు యత్నించగా ఐసిడిఎస్ వారు అడ్డుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి చదివించారన్నారు. ఆ విద్యార్థి చదువుల్లో బాగా రాణించి మొదట ర్యాంకు సాధించిందని ఇది ఎంతో గర్వకారణం అన్నారు. ఈ స్కూల్‌ను పరిశీలించానని, డ్రైయినేజీ సమస్య ఉందని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. మరుగుదొడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తను నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తిరుపతి డివిజన్ విద్యాశాఖాధికారి బాలాజి, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు రవి, భానుమతి, సి.డి.పి.ఓ.సుధారాణి, మధుసూదన్ రెడ్డి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మేగా పేరెంట్స్, టీచర్స్‌డేలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని జెట్ పి. బాలికల ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం మేగా పేరంట్స్‌బి టీచర్స్ డే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో తల్లి తండ్రులు భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రధానంగా విద్యార్థులు కు మధ్యాహ్న న భోజన పథకం, విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు చూచనలతో పాటు ఉపాధ్యాయుల సలహాలు ముఖ్యమని తెలియజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు, విద్యా సంస్కరణలకు, ఊపిరి నింపడం లక్ష్యమన్నారు. అనంతరం నృత్య ప్రదర్శనలు, క్రీడా విజయాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికేట్లు , మరియు మోడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకరరెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ఎ.జి. కిషోర్, జనసేనా పట్టణ అధ్యక్షులు పొన్నా కాటయ్య, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తాడిపర్తి ఆదినారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి ప్రమీల రాణి, ప్రదానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.





## 11న శోభాయాత్రను విజయవంతం చేయండి

**-అన్నమయ్య కళాక్షేత్రం పిలుపు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** స్థానిక మంగళం బిటిఆర్ కాలనీ నుండి టీటీడీ వారి అన్నమయ్య కళాక్షేత్రం మీదుగా టీటీడీ పరిపాలన భవనం వరకు ఈ నెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు శోభాయాత్ర ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం అధినేత విజయ్ శంకర్ స్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో మీడియా ముందు ఆ కళాక్షేత్రం సభ్యులతో కలిసి శోభాయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం శంకర్ స్వామి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధికెక్కిన హిందూ దేవాలయం తిరుమలలో పవిత్రత లోపించిందని, మరో వైపు చిరుత పులుల దాడులు, ఇంకో వైపు లడ్డు కల్తీ,అలిపిరి వద్ద అమ్మాయిల డాన్సులు ఇలాంటివి పునరావృతం కాకుండా, టీటీడీ విజిలెన్స్ వారు జాగ్రత్త వహించాలని కోరారు. తాము తలపెట్టిన ఈ శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఎంపీ దగ్గుమళ్ళ

**- అన్ని రంగాల్లో ఏపీకి ప్రాధాన్యతివ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి**
**- నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం**

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ హక్కులను సాధించడంతో పాటు.., రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఏపీ ఎన్డీఏ కూటమి ఎంపీలైన తామంతా ఐక్యంగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అంతేకాకుండా అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యతనివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. అలాగే తమ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎన్డీఏ సర్కార్ ను కోరుతున్నట్లు చెప్పారాయన. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ శనివారం తమ కర్తవ్య నిర్వహణకు సంబంధించిన అంశాలను మీడియాకు వివరించారు. ఎన్డీఏ కూటమి ఎంపీలతో కలిసి భారత దేశంలో వేగంగా పనిచేస్తున్న గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్స్ అందిస్తున్న సేవలు, దీనికి సంబంధించి లొకేషన్స్ ఎక్కడెక్కడ ఉన్నాయని ముఖ్యంగా ఏపీలో ఎన్ని పనిచేస్తున్నాయనీ. అలాగే వరద వాతావరణ కార్యాలయాలు, జాతీయ విపత్తు కేంద్రాల నిర్వహణకు సంబంధించిన వివరాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు చెప్పారు. దీనికి కేంద్ర సర్కార్ సానుకూలంగా స్పందించడమే కాకుండా సంబంధిత శాఖల నుంచి సమాధానమిస్తూ లేఖలు పంపినట్లు



తెలియజేశారు.దేశ వ్యాప్తంగా 354 గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్స్ సేవలందించినట్లు భారతీయ రైల్వే శాఖామంత్రి లేఖలో వివరించారనిచెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., 2021 డిసెంబర్ 15 న గతి శక్తి మల్టీ-మోడల్ కార్గో టెర్మినల్ విధానం ప్రారంభించినట్లు గుర్తుచేశారు. ఇందులో ఏపికి సంబంధించి 91కేంద్రాలలో జి.సి.టి సేవలందిస్తోందన్నారు.గతి శక్తి కార్గో టెర్మినల్ అనేది భారతీయ రైల్వేలు సరకు రవాణాను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసిందన్నారు. సరకు రవాణా ఆదాయాన్ని పెంచడం, ట్రాక్ రద్దీని తగ్గించడం, రైలు కార్గోలను నిర్వహించడానికి అదనపు టెర్మినల్స్ అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో ఈ టెర్మినల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని వరద వాతావరణ అంచనా కార్యాలయాల విషయానికొస్తే. వాతావరణ మార్పులను గుర్తించే జాతీయ వరద వాతావరణ అంచనా కార్యాలయాలు దేశవ్యాప్తంగా 15 ఉన్నాయని కేంద్ర భూ విజ్ఞాన శాఖా మంత్రి జితేంద్ర సింగ్.., తన లేఖ ద్వారా సమాధానం ఇచ్చారని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ లో ఒక్క జాతీయ వరద వాతావరణ అంచనా కార్యాలయం కూడా లేదని కేంద్ర మంత్రి వివరణ ఇచ్చినట్లు ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు. వీటన్నింటిని సాధించుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధి వైపు పయనిస్తుందని ఎంపీ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు.

## భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేలంపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలలో కబ్జా కాబడిన భూములు,ప్రభుత్వ భూములు, భూ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి. మండల అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి.. మేయర్ అముద

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని, విద్యార్థులను క్రమశిక్షణతో మంచి వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని మేయర్ ఎస్ అముద చెప్పారు. శనివారం గాండ్లపల్లి నగరపాలక ఉన్నత పాఠశాలలో మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశానికి మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్నతనంలోనే మంచి వైపు నడిపించాలన్నారు. నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు చదువుతున్న తీరును, వారి ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. పాఠశాలలో చేపట్టాల్సిన




అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై తల్లిదండ్రులతో చర్చించారు. సమావేశంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ... నగరాభివృద్ధికి కృషి చేద్దాం

- ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయి - కలిసికట్టుగా ప్రజలకు మంచి చేద్దాం
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- మేయర్ ఎస్ అముద అధ్యక్షతన నగర పాలక కౌన్సిల్ సమావేశం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పార్టీలకతీతంగా.. సభ్యులంతా సమన్వయంతో, కలిసికట్టుగా చిత్తూరు నగరాభివృద్ధికి కృషి చేద్దామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం నగర మేయర్ ఎస్. అముద అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యుల హోదాలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరై మాట్లాడారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన వివిధ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. చిత్తూరు నవరాభివృద్ధికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందుకు సభ్యుల సహకారం కావాలన్నారు. చిత్తూరు నగర సమగ్రాభివృద్ధి, నగరంలో నీవా నది పొడవునా రీటైనింగ్ వాల్, యూనివర్సిటీ స్థాపన, ఇరువారం నుంచి తానా వరకు, కట్టమంచి నుంచి కలెక్టరేట్ వరకు ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విన్నవించడం జరిగిందని, సీఎం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటా మని చెప్పారన్నారు. నగరంలో నీటి సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు వేగంగా స్పందించాలని, చిన్నపాటి మరమ్మతులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గాంధీ సర్కిల్ వద్ద బస్సు షెల్టర్ల నిర్మాణాన్ని అపోలో వారి సహకారంతో పూర్తి చేస్తాన్నారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారి కోసం ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తుందని.. నిజంగా ఇల్లు లేని, అర్హులైన వారిచే కార్పొరేటర్లు శ్రద్ధ తీసుకొని దరఖాస్తు చేయించాలన్నారు. సమావేశంలో భాగంగా మేయర్ ఆమో దంతో అజెండా అంశాలపై చర్చించారు. అజెండా అంశాల్లో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం సంబంధించి గడిచిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు, ముందస్తు అనుమతి పొందిన పనులకు నిధుల కేటాయింపు, పాత ప్రతిపాదనల స్థానంలో కొత్త ప్రతిపాదనలను చర్చించారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో చిత్తూరు మండలం మంగసముద్రం రెవెన్యూ గ్రామానికి సంబంధించి సర్వే నెంబరు 164,165,166, 167, 168/1,169,170లోని భూమిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర విద్యాలయం పాఠశాల ఏర్పాటు చేయుటకై రెవెన్యూ శాఖకు బదిలాయిం చడంపై చర్చించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన కూరగాయల మార్కెట్, జంతువధశాల, కాను బ్రహ్మానంద రెడ్డి, ఎన్టీఆర్ బస్టాండ్లలో గుత్త వసూళ్లకు గతంలో టెండర్ పొందిన వారు వేలంపాట మొత్తాన్ని చెల్లిం చకపోవడంతో సదరు వేలం పాటను రద్దు చేయుటకు, కలిగిన నష్టాన్ని వసూ లు చేయుటకు, తిరిగి వేలంపాట నిర్వహించడానికి, అప్పటివరకు డిపార్ట్మెంట్ చే వసూలు చేయుటకు,నగర పాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో ఖాళీగా ఉన్న షాపులకు ఇటీవల నిర్వహించిన వేలం పాటలో హెచ్చు పాటదారులకు షాపులు కేటాయించుట., నగర పాలక సంస్థలో ఆప్కాస్ ద్వారా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన బోర్ ఆపరేటర్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు,నగర పాలక సంస్థకు చెందిన ప్రాంతాల్లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దుకాణాలకు అద్దె బకాయిలను పూర్తిగా చెల్లించిన వారికి కాలపరిమితి ముగిసినందున ప్రభుత్వ నిబంధనలను ప్రకారం 33.3శాతం అద్దె పెంచి రెన్యువల్ చేయుట. తహశీల్దార్ లేఖ మేరకు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లో సంస్థలు, కార్యా యాలకు ఇదివరకే కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగా అప్పగించిన భూములకు సంబంధించి ఆమోదించారు. కౌన్సిల్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. సమావేశంలో భాగంగా సభ్యులు అడిగిన పని ప్రశ్నలకు కమిషనర్ సమాధానాలు ఇచ్చారు. అంతకు ముందు నగరపాలక కార్యాలయానికి కొత్తగా వచ్చిన ఉద్యోగులు సభ్యులకు పరిచయం చేసుకున్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## సూర్య వార్తకు స్పందన
### ఇంటిపై ఉన్న విద్యుత్ లైన్ మార్పు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి. కొత్తకోట గ్రామ పంచాయతీ పరిధి లోని మన్నారపల్లి వై ఎస్ ఆర్ కాలనీలో నివాసం ఉన్న వెంకటేష్, రోజా అనే వారి ఇంటిపై ఇంటిపై చేతికి అందే రీతిలో విద్యుత్ తీగలు ఉన్నాయని అనేకసార్లు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసికెళ్లిన ప్రయోజనం లేదని నేటి తెలుగు దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రికలో 2024 నవంబర్ 24తేది అదివారం "విద్యుత్ తీగలు-పట్టించుకోని విద్యుత్ శాఖ అధికార్లు" అనేశీర్షిక వెలువ డింది. దీంతో సంబందిత విద్యుత్ శాఖ అధికార్లు స్పందించి ఈ నెల 5 వ తేది గురువారం ఇంటిపై ఉన్న విద్యుత్ స్తంభా న్ని మార్చి బాధితులకు న్యాయం చేశారు. అందుకు సూర్య జాతీయ తెలుగు దిన పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియ జేసారు.

## చిరుత పులి సంచారం!

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దయల్లకుంట్ల ప్రక్కనే గల గుట్టప్రాంతం లో చిరుతపులి సంచారం చేస్తున్నట్లు గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.భయాందోళనలో గ్రామస్తులు ఉన్నారు.ఈ నేపత్యం లో అటవీ ప్రాంతం సమీపం లో గ్రామాలు ఉండటం తో చుట్టుప్రక్క గ్రామస్తులు బిక్కుబిక్కుమనిగడుపుచున్నారు.



## బాలల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుందాం: ఎమ్మెల్యే బొజ్జల

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** బాలల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకుందామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తొట్టంబేడు మండలం పెద్దకన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పరచా లనే ఆశయంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇలాంటి సమావేశాలతో విద్యార్థుల ఆసక్తి. ఆరోగ్యం ఆశయాలు తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థు ల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇదో మంచి వేదిక అని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రైవేటు పాఠశాలల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లో సైతం క్రమం తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని ఆయన సూచించారు. నేటి తరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాల న్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి మాట్లాడుకోవడం వలన విద్యార్థుల భవితకు బంగారు బాట వేసిన



వారు అవుతారన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఆ దిశగా వారి అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించడం వల్ల వారు సమాజంలో వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఇక క్రీడలు, తదితర రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గాలి మురళినాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, విజయకుమార్, ఎంఈవో భారతి, భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చదివితే మీలోనే ఎంతోమంది గొప్ప వాళ్ళు అవ్వచ్చు : ఎమ్మెల్యే థామస్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలం లోని కొత్తపల్లి మిట్ట, ఎస్ఆర్‌పురం హైస్కూ ల్ లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు కొత్తపల్లి మెట్ట పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తల్లిదండ్రులు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వ్యక్తులు ఎంపీలు,ఎమ్మెల్యేలే కాకుండా అనేకమైన ఉన్నత వృత్తులలో కూడా నియామకం అవడానికి సిద్ధపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల పిల్లలు కూడా ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాలని చాలామంది ప్రభుత్వ స్కూల్లో చదివిన వాళ్లంతా ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు తాను కూడా ఒకప్పుడు ప్రభుత్వ స్కూల్లోనే చదివానని గుర్తు చేశారు విద్యార్థులు మంచి చదువులు చదవాలంటే తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయులు తోడ్పాటు ఎంతో అవసరం అని తెలిపారు. అదేవిధంగా స్కూల్ తరపున పిల్లలకి కూలింగ్ రూఫ్ కూడా మంజూరు చేయ స్తానని హామీ ఇచ్చారు దీంతోపాటు పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకారం అంది స్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతప్ప, ఎస్ఐ సుమన్, ఎంఈఓ లు సబర్మతి, అరుణాచల రెడ్డి,ఎంపీడీవోమోహన్ మురళి, తహసీల్దార్ లోకనాథ,స్కూల్ కమిటీ చైర్మన్ ప్రహ్లాదన్, నాయకులు జయశంకర్ నాయుడు, గుండయ్య సూరి రెడ్డి రావిళ్ళ లోకేష్, కిసాన్ చంద్,యోగి నాయుడు, జీవన్ కుమార్, గురునాథం అధికారులు, కార్యకర్తలు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## చిత్తూరు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం ఉదయం చిత్తూరు నగర పాలక పరిధిలోని కోడిగుట్ట ఇందిరమ్మ కాలనీలో రూ.13 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డుకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని 50 డివిజన్లో మౌలిక సదుపాయాలైన సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నగర అభివృ ద్ధికి సంబంధించి సమగ్రమైన అంచనాలతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ని కలిసి విన్నవించడం జరిగిందని, త్వరలోనే నిధులు విడుదలవుతాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలన్నింటిని నెరవేర్చడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.ఆముద, కమిషనర్ పి.నర సింహ ప్రసాద్, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే విద్యార్థి చదువు మీద శ్రద్ధ చూపాలి

- చిన్ననాటి చదువు జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి - సబ్ కలెక్టర్

**వాకాడు, మేజర్ న్యూస్ :** విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఈ విద్యా ర్థిని విద్యార్థులను చూసి నా చిన్ననాటి చదువు, జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా అన్నారు. వాకాడు ఎస్ఏఎల్‌సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆత్మీయ పేరెంట్స్, టీచర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థి చదువు మీద శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఉన్నత చదువులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు, విద్యార్థిని విద్యా ర్థులు బాగా చదువుకొని మంచి ఉన్నత ఉద్యోగాలు చేసి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అదే విదంగా పాఠశాలలోని ఉపాధ్యాయులకు కూడా మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఉన్న 72 పాఠశాలలో ఆయా ప్రధాన ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు , విద్యా ర్థులు తల్లిదండ్రులు లతో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ నసీం అలీ, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహిస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పట్టణ, మండల పాఠశాలల్లో శనివారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్కూల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి స్కూల్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు విద్యార్థులకు అవసరమైన విద్యాబోధన మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన సూచనలను, తల్లిదండ్రుల ద్వారా తీసుకొని వాటిని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, నాయకులు సమీపతి, మణి, హరీ, మహేంద్ర, కంగా నెల్లూరు వెంకటరమణ, రాంబాబు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తు లకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి ఆర్డీఓ



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నమాంబట్టు గ్రామం నందు శనివారం రెవెన్యూ సదస్సును తహసిల్దార్ శరత్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి విచ్చేశారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలపై స్పందించిన ఆర్డీవో తక్షణమే వీటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, సర్పంచ్ రమణయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళి రెడ్డి, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవముగా సుబ్రహ్మణ్యషష్ఠి

**- ఘనంగా సుబ్రమణ్య స్వామికి కళ్యాణం**



**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామెత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో శనివారం సుబ్రమణ్య షష్టిని పురస్కరించుకొని ఆలయ ఆవరణంలో ఉన్న వల్లి దేవసేన సామెత శ్రీ సుబ్రమణ్య స్వామి వారికి అంగరంగ వైభవముగా కళ్యాణం జరిపించారు, వేదపండితులు శాస్రోక్తముగా స్వామి,అమ్మవార్ల ముందు ఆలయ మాజీ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి దంపతులు చేతులు మీదుగా గణపతి పూజ చేశారు, అనంతరం బాషికాలకు పూజ చేసి వల్లి,దేవసేన ,సుబ్రమణ్య స్వామి వార్లకు ధరింపజేశారు, నూతన వస్త్రాలను సమర్పించి సుముహూర్తాన జిలకరా బెల్లం సంప్రదాయాన్ని జరిపించారు, భక్తులకు మంగళ్యాన్ని చూపించి మాంగల్యధారణ చేశారు, అలాగే మాజీ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి దంపతులు చేతులమీదుగా తలంబ్రాలు పోశారు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణంను కనులారా వీక్షించి తరించారు,ఈ సందర్భముగా భక్తులకు అన్నప్రసాదాలు పంచిపెట్టారు.

## వల్లిపేడు ఉన్నత పాఠశాలలో మెగా పేరంట్-టీచర్స్ సమావేశం

**గూడూరు, మేజర్ న్యూస్:** వల్లిపేడు ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్– టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు.



ప్రధానొపాధ్యాయులు మధుకర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చేర్మన్ బండి మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. తల్లిదండ్రులకు క్రీడలను నిర్వహించడం జరిగింది. తల్లులకు ముగ్గుల( రంగోళి) పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు కూడా ఆటపోటీలు,వ్యాసరచన, క్విజ్ పోటిలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు జరిపి బహుమతులు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులందరినీ ఒక్కచోట సమావేశపరిచి వారి అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అందరినీ పాఠశాల విద్యాకమిటి చైర్మన్ వేదికపైకి ఆహ్వానించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆహ్వానించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముచ్చకాల నందకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల భాద్యతను వివరించారు. జనసేన నాయకులు జమాలబాష మాట్లాడుతూ విద్యార్థులను వాళ్ల ఆసక్తిని గుర్తించి ప్రోత్సాహించాలని సూచించారు. ఈ సమావేశం లో మాజి సర్పంచ్ బందిల రత్నయ్య, షఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని తూర్పు మగసాలు పెట్రోల్ బంక్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి కిగాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు లోకి వెళ్తే నక్క బండ కు చెందిన రాజన్నకుమారుడు సుబ్రహ్మణ్యం(40) పెట్రోల్ బంక్ దగ్గర నుండి ద్విచక్ర వాహనంలో తూర్పు మోగాసాల్ వైపు వస్తుండగా పలమనేరు వైపు వెళ్తున్నద్విచక్రవాహనం ఢీకొని గాయపడ్డాడు. అతనిపుంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిస్తానంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం

**- చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రూరల్ మండల పరిధిలోని పాలూరు పంచాయతీ పాలంతోపు ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌ను ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అభివర్ణించారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు సక్రమంగా హాజరై క్రమశిక్షణతో మెలిగి ఉపాధ్యాయులు నేర్పించే పాఠశాలను క్రమంతప్పకుండా నేర్చుకోవాలన్నారు. ఏదైనా అర్థం కాకపోయినా అడిగి తెలుసుకోవాలన్నారు. అలాగే పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుధాకర్ పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీలు, వంటావార్పు కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులతో పాటు అందరూ కలసి సహపంతి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు శోభరాణి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సక్రమంగా పాఠశాలకు పంపి వారి ఉన్నత చదువులకు దోహద పడాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇళ్లకు వచ్చిన తర్వాత వారికి పాఠశాలలో చెప్పిన పాఠాలలో సందేహాలను నివృత్తి చేయాలన్నారు. తదనంతరం జ్యూస్ ఫ్యాక్టరీ సహాయ మేనేజర్ వేణుగోపాల్‌ను పాఠశాల కమిటీ వారు వంట గది నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి వేణుగోపాల్ సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేసిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం వేణుగోపాల్‌ను పేరెంట్స్ కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. చివరగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ ఇన్‌చార్చి శరత్, రవి, అంగన్వాడి టీచర్ రామా దేవి, సుదీర్, సంఘమిత్ర హారిక, వెంకటేశులు, చంద్ర, పాండు రంగయ్య, చెన్నయ్య, మధు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి : గుంత లక్ష్మణ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని భావి పౌరులుగా తీర్చిదిద్దుతూ తద్వారా సమాజ హితం కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శనీయులని ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి అన్నారు. అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘ్ ప్రతినిధుల సమావేశం శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి రామిరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి మాట్లాడారు. నేటి సమాజంలో సామాజిక మధ్యమాలలో మత్తు పదార్థాలు, పరిపక్వత లేని ప్రేమ పరిచయాలతో



విద్యార్థులు ప్రలోభాలకు గురై పక్కదారి పడుతున్నారు. వీరిని సరియైన దారిలో నడిపించే బాధ్యత తల్లిదండ్రుల కంటే కూడా ఉపాధ్యాయులపై అధికంగా ఉందన్నారు. దానికి అనుగుణంగా అధ్యాపకులు అందరూ విద్యార్థినీ విద్యార్థులను జాతీయ భావాలు కలిగి దేశ అభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను తమ భుజస్కందాలపై తీసుకోవాలని కోరారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దే విధంగా పాఠ్య ప్రణాళికలలో ఆధునిక విజ్ఞానాన్ని చేర్చి ప్రపంచ దేశాలకు దీటుగా భారతీయ విద్యార్థినీ విద్యార్థులను తయారు చేయవలసి బాధ్యత కూడా విద్యాసంస్థలు అధ్యాపకులపై ఉందని తెలియజేశారు. దేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఔచిత్యాన్ని, గొప్పతనాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకునే విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో కళాశాలలో విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు అధ్యాపకులకు అవగాహన సదస్సులను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏ బి ఆర్ ఎస్ ఎం ప్రతినిధులు ప్రొఫెసర్ వరదరాజన్, ప్రొఫెసర్ రాజశేఖర్, ప్రొఫెసర్ బాలాజీ డాక్టర్ బాలసుబ్రమణ్యం డాక్టర్ రమేష్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ మంజునాథ్, వివిధ విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు సుమారు 60 మంది పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాల్లో మార్పు కోసమే తల్లిదండ్రుల సమావేశం



**యాదమరి, మేజర్‌న్యూస్:** విద్యార్థుల జీవితాల్లో మార్పు కోసమే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డి. కె.చెరువు నందు మెగా తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వచ్చిన తల్లిదండ్రులుకు ముగ్గుల పోటలు, టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు .రవీంద్రారెడ్డి పాఠశాల కమిటీ ఛైర్మన్, వైస్ చైర్మన్ గ్రామ పెద్దలు చంద్రశేఖర్, పురుషోత్తం పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీరంగలక్ష్మి రూ.5వేలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, బాలసుబ్రమణ్యం మణి, గిరి బాబు, ఉమాదేవి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టినమెగా పేరెంట్స్ మండల కేంద్రంలో కమ్మతిమాపల్లి ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి. ఉన్నతమైన ఆలోచనలకు అనుగుణంగా శ్రమించి లక్ష్యాలు చేరుకోవాలని చెప్పారు. సమావేశంలో చుడా ఛైర్మన్ కఠారి హేమలత, మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు, మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి,వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు, గుడిపాల ఎస్సై రామ్మోహన్, గుడిపాల ఎంపీటీసీ గోల్ల హరి ప్రసాద్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో శివరాజన్, ఎంఈఓ గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి మేధావే -హెచ్ఎం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి మేధావేనని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అనంతరం విశ్రాంతి ఎంఈఓ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థులు చదువులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమానికి ఎంపీడీవో అమర్నాథ్, పాఠశాల కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ సర్పంచ్ శిల్ప, ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో మెగా ఆత్మీయ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని వైభవంగా జరుపుకున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

## ఇసుక అక్రమ రవాణాపై శ్రీసిటీ సీఐ, ఎస్ఐ పంజా

**- 3 ట్రాక్టర్లు సీజ్, ఐదుగురు రిమాండ్**

**తడ (శ్రీ సిటీ): మేజర్‌న్యూస్:** శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ హరిప్రసాద్ తమ సిబ్బందితో కలిసి శనివారం ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల నుండి తమిళనాడుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లు నాయుడుకుప్పం చెక్ పోస్ట్ వద్ద పట్టుబడినట్లు వారు తెలిపారు. కేసు నమోదు చేసి, ట్రాక్టర్ లను సీజ్ చేసినట్లు, 5మందిని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకొని వారికి కఠిన శిక్ష విధించడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## అపాచీ పరిశ్రమను సందర్శించిన ఆర్డీఓ కిరణ్మయి



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబట్టు సెజ్‌లో ఉన్న అతి పెద్ద పరిశ్రమ అయిన అపాచీ పరిశ్రమను శనివారం సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి సందర్శించారు. వీరిని అపాచీ పరిశ్రమ విజిఎం గవిన్ చాంగ్, పిఆర్వో మోహన్ ఆహ్వానించి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్డీఓ పరిశ్రమంలోని కొన్ని ప్లాంట్లను సందర్శించి పరిశ్రమ యజమాన్యంతో, కార్మికులతో ముచ్చటించారు. ఆర్డీఓ వెంట తహసిల్దార్ శరత్ బాబు విఆర్ఓ చలపతిరావు ఉన్నారు.

## మధ్య వర్తిత్వంగా ఉండి కేసులు త్వరితగతిన పరిష్కరించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో న్యాయవాదులతో 12వ అదనపు జిల్లా శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయ స్థానానికి మధ్య మధ్యతత్వమును ఉపయోగించుకొని కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కరించాలని కోరారు. సెక్షన్ 89 ప్రకారం 1908 సివిల్ ప్రొసీజర్స్ ను 1999 అమెండ్మెంట్ చేశారు. మీడియేషన్ చట్టంతో విప్లవాత్మక మార్పులు చేయొచ్చని తెలిపారు. కోర్టుకు వెళ్లకుండా కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు .దీని ప్రకారం ప్రతి ఒక్క న్యాయవాదులు ఉపయోగించుకోవాలని కోరారు.

## తినీలపూడిలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం



**కోట, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిన్నెలిపూడి పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుష్మా రెడ్డి వచ్చారు ఈ కార్యక్రమంలో సుష్మా రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వచ్చిన తల్లిదండ్రులకి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు , ప్రైవేట్ స్కూల్స్ కి ఏ మాత్రం తీయబోవని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న వసతులు మొత్తం అక్కడ ఉన్న తల్లిదండ్రులకు వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన తల్లిదండ్రులకు భోజనాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తిన్నేలపూడి విఆర్ఓ , పుచ్చలపల్లి పవన్ కుమార్ , పుచ్చలపల్లి రాజేష్ , పుచ్చలపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మంగళం పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు...



**మంగళం, మేజర్ న్యూస్:** తిరుపతి మంగళం పంచాయతీకి ఆరు లక్షలు విలువచేసే ట్రాక్టర్‌ను శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులి వర్తి నాని మంజూరు చేశారు. పంచాయతీ పరిధిలోని చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను సేకరించి తీసుకెళ్లడానికి ఈ ట్రాక్టర్ ఎంత ఉపయోగపడుతుందని సెక్రెటరీ తెలియజేశారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య

### ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య





శాంతిపురం మేజర్ న్యూస్: తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను హతమార్చిన సంఘటన మండల పరిధిలోని 64 పెద్దూరు పంచాయితీ సోలిశెట్టిపల్లి గ్రామంలో శనివారం వెలుగు చూసింది. రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ నరేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... సోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన మీనా తన భర్త గోవిందప్ప 38 నాలుగో తారీఖు నుండి కనిపించడం లేదంటూ గ్రామస్తులు తెలిపి, వారిని వెంటపెట్టుకుని వచ్చి ఈ నెల 5న రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. గోవిందప్ప కుటుంబ సభ్యులను, మిత్రులను విచారించి రాళ్ళబూదుగూరు చెందిన ఆనంద్ అనే వ్యక్తితో మీనా కు పరిచయం ఉన్నట్లు తెలిసిందన్నారు. విచారణలో భాగంగా నిందితుడు ఆనందును పోలీసులు విచారించగా ఈనెల 4వ తారీఖున మీనా, మరో వ్యక్తి సహాయంతో గోవిందప్పను హతమార్చి గుడిపల్లి మండలం బిసానత్తం గ్రామం సమీపంలోని కర్ణాటక సరిహద్దుల్లో మృతదేహాన్ని పడేసినట్లు ఆనంద్ స్వయంగా ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ నరేష్ తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని సోలిశెట్టిపల్లి గ్రామస్తులు కోరారు.

## విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** విద్యాభ్యాసంలో ఉన్న ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రుల పర్యవేక్షణ,ప్రోత్సాహం ఎంతో అవసరమని ఎం జె పి కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య సూచించారు.శనివారం మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ఆవరణంలో తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ ఉప మండల అధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులుగా నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు ను ఆహ్వానించారు. అతిథులకు పూలమాల, శాలువాలతో సత్కరించారు. అనంతరం హాజరైన తల్లులకు రంగవల్లి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు.పిల్లల తండ్రులకు టగ్ ఆఫ్ వార్ ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఏవో జ్యోతిర్మయి, కళాశాలబోధన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో విద్యార్థులకు ఉజ్వల భవిత : డిఎస్పీ శ్రీలత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పిల్లల పట్ల జాగ్రత్త వహిస్తూ వారిని క్రమశిక్షణలో నడుపుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అవసరం ఉందని మహిళా డిఎస్పీ శ్రీలత వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు టీటీడీ గోవిందరాజ స్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి చంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డి.ఎస్.పి శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విద్యాబుద్ధిలో తల్లిదండ్రులు పాత్ర ప్రధానమైనదని గుర్తు చేశారు. నేటి ఆధునిక సమాజంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల పట్ల అప్రమత్తంతో ఉంటూ వారిని జాగృతి చేస్తూ సన్మార్గంలో నడిపి సమాజ హితోదికులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి మంచి నడవడికను క్రమశిక్షణను అలవర్చుకుని మంచిగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్ సపోర్టు వ్యవస్థాపకరాలు తంగసున్నీషా బేగం, రిటైర్ట్ ప్రధానోపాధ్యాయులు ముందరటం నాయుడు, పాఠశాల కమిటీ ఛైర్మన్ లత, మంజుల విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శుభమస్తు లక్కీ డ్రా విజేత వంశీకృష్ణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** క్రిస్మస్ న్యూ ఇయర్ సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని స్థానిక వివి మహల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్ మాల్ లో శనివారం లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. శుభమస్తు షాపింగ్ మాల అధినేతలు భయ్యా శ్రీనివాసులు, భయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన లక్కీ డ్రాలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతను ఎంపిక చేసి విజేత వంశీకృష్ణకు ఎలక్ట్రికల్ స్కూటర్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని శుభమస్తులో ప్రత్యేక ఆఫర్లతో పాటు వేయి రూపాయలు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. శుభమస్తు షాపింగ్ మాల్ కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి బహుమతి అందించేందుకు లక్కీ డ్రా స్కీమును నిర్వహించి నలభై స్కూటర్లు రెండు పెద్ద కారులను ఏర్పాటు చేశారన్నారు. శుభమస్తు వన్ ప్లస్ వన్ ప్లస్ టు ఆఫర్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని లక్కీ డ్రాలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**శుభమస్తులో పండగల బలే ఆఫర్లు :** క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని శుభమస్తు షాపింగ్ మాల్ భలే పండుగలు భలే బహుమతులతో ప్రత్యేక ఆఫర్ల అందిస్తున్నామని మేనేజర్ మునిశంకర్ తెలిపారు. ప్రతి 1000 రూపాయలు కొనుగోలుపై ఒక కోపం ఉచితంగా అందిస్తున్నారని, శుభమస్తు పండగ ఆఫర్లను సద్వినియోగం చేసుకొని బహుమతులను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి 25 ఫిర్యాదులు



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తోటకనుమ గ్రామపంచాయతీలో రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు పేర్కొన్నారు.శనివారం తోటకనుమ గ్రామంలో 25ఫిర్యాదులు రాగా, వాటిలో కోర్టుకు సంబంధించినవి, సర్వే సంబంధించినవి, కొటేషన్లు, ఖాతా నెంబర్లు చేర్చడం విషయాలపై ఫిర్యాదులు వచ్చాయని తహశీల్దార్ పార్వతమ్మ తెలిపారు. సంబంధించిన సమస్యలు కాగా మిగిలిన రెవెన్యూ సమస్యలుగా గుర్తించినట్లు తహశీల్దార్ పార్వతి తెలిపారు. రెవెన్యూ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు ఏ.యం రంగనాథ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ హరినాథ్, ఎంఆర్ఐ మోహన్‌రెడ్డి, గుణశేఖర్, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెగా తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల సమావేశం



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాశిం గాడు కుప్పం లో శనివారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయిలో సుమారు 200పై చిలుకు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధికారి నెల్లూరు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తడ మండల స్థానిక ప్రజాప్రతినిధులు ఎస్.ఎం.సి చైర్మన్, పూర్వ విద్యార్థులు, పాఠశాల అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో చదివే పిల్లలచే నృత్యాలు ,సాం స్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలకు విచ్చేసిన అతిథులను, తల్లిదండ్రులను బాగా ఆకట్టుకున్నాయి.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు ఒక్క అడుగు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాల ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు తాడు లాగే పోటీలను, ముగ్గుల పోటీలను అనేక రకాల పోటీలను నిర్వహించి పోటీల్లో విజయం సాధించినటువంటి తల్లిదండ్రులు అందరికీ బహుమతులను ప్రధానం చేశారు తల్లిదండ్రులకు అందరికి సహపంతి భోజనాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారిని లీలామాధవి, చౌడేపల్లి పాఠశాల స్థలదాత ఉద్యానవనధాత గౌరవనీయులు డాక్టర్ పావులూరి మురళీధర్ నాయుడు పాల్గొన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్,సబ్ ఇన్స్పెక్టర్ వి నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, తిరుమలమ్మ, వైద్యాధికారి పవన్ కుమార్ , మండల నాయకులు జంపాల్శ్రీనివాస్ నాయుడు , ముని వెంకటప్ప, వైస్ చైర్మన్ రాధిక పాల్గొన్నారు.

## పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**ఓజిలి,మేజర్ న్యూస్:** పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లల స్థితిగతులైన చదువు పట్ల, వ్యవహార శైలి, అభిరుచులు, క్రీడలు వంటి వాటిపై ఉపాధ్యాయుల యొక్క ఆధ్వర్యంలో తెలుసుకునేందుకే పి టి ఎం ముఖ్య ఉద్దేశమని తెదేపా సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య తెలియజేశారు. ఓజిలి మండలంలోని కురుగొండ హై స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన టిపిఎం కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ధార అంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలను చిన్నతనం నుంచే మంచి నడవడిక నేర్పించి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ప్రతిరోజు తల్లిదండ్రులు పిల్లలు యొక్క నడవడికను గమనించాలన్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, విద్యా సామగ్రిని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రమీల, చైర్మన్ కరిముల్లా, తెదేపా నాయకుడు కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయుర్వేదిక వైద్యురాలు మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సప్తవర్ణ శోభితం పద్మావతి అమ్మవారి పుష్పయాగం

(మొదటిపేజీ తరువాయి)

8 గంటల వరకు శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో పుష్పయాగ మహో త్సవం కన్నుల పండుగగా జరిగింది. వేదపారాయణం నడుమ చామంతి, వృక్షి, సంపంగి, గన్నేరు, రోజా, మల్లెలు, మొల్లలు, కనకాంబరాలు, తామర, కలువ, మొగలి, మాను సంపంగి, సెంటు జాజులు, పగడపు పూలు వంటి 14రకాల పుష్పాలు, మరువం, ధవనం, బిల్వం, తులసి, కదిరిపచ్చ వంటి ఆరు రకాల పత్రాలతో అమ్మవారికి పుష్పాం జలి చేపట్టారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందారు. బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల కానీ



తెలియక ఏవైనాలోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయ శ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో జేఈఓలు వీర బ్రహ్మం, గౌతమి, ఆలయ డెప్యూటీ ఈఓ గోవింద రాజన్, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# దేశ భద్రతలో త్రివిధ దళాల పాత్ర కీలకం

## చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశ భద్రతలో త్రివిధ దళాల సేవలు అత్యంత కీలకమైన వని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు జిల్లా సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమం శనివారం నగరంలోని స్థానిక జిల్లా కలెక్టర్ బంగ్లా నందు జిల్లా సైనిక సంక్షేమశాఖఅధికారి కె.వి.రాఘవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొని, సాయుధదళాల పతాక దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం తనవంతుగా విరాళం అందజేసి జిల్లాలోని అధికారులు ప్రజలు అందరూ కూడా సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాలు విరివిగా అందచేయ వలసినదిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కన్నా, వినాయకరెడ్డి, సాయి ప్రకాష్, కె.రమేష్, మాజీ సైనికులు కె.వరదరాజులు, రామచంద్ర ఎన్‌సిసి అధికారులు, క్యాడిడేట్స్ పాల్గొన్నారు.



# దోమల లార్వాను నాశనం చేయడానికి డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నాం

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో దోమల లార్వాలను నాశనం చేయడానికి మనుషులు వెళ్ళడానికి వీలు లేని ప్రాంతాల్లో డ్రోన్లతో మందులను పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని నారాయణపురం వద్ద శనివారం డ్రోన్లతో మందులను పిచికారి చేసే కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో ఎక్కువగా దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. వాటిని నివారించేందుకు మందులను స్ప్రే చేస్తున్నామని అన్నారు. మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారీ చేస్తున్నామన్నారు. నారాయణపురం వద్ద మురుగునీరు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ మందులు పిచికారీ చేస్తున్నామని అన్నారు. నగరంలో అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా 32ప్రాంతాల్లోని 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో



పిచికారీ చేస్తున్నామన్నారు. ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామన్నారు. ఇప్పటికే రెండు విడతలుగా చేశామని, మూడవ విడత ఈ మందులు పిచికారీ చేస్తున్నామన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ ఉన్నారు.

# నియోజకవర్గానికి వందపడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తెప్పిస్తాం

## జిల్లాలోనే నియోజకవర్గాన్ని నెంబర్ వన్ చేస్తాను
## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా, నియోజకవర్గంలో అడుగుపెట్టగా ఎమ్మెల్యే థామస్‌కి నియోజకవర్గం నాయకులు పూలమాలతో టపాసులతో అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. శనివారం ఎస్ఆర్ పురం మండలం, టిడిపి పార్టీ కేంద్ర ఆవరణంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత, మొట్టమొదటి సారిగా నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో చేయలేని పనిని మన ప్రభుత్వం ఐదు నెలలు చేసిందని అదేమిటంటే ఎస్ఆర్ పురం మండలానికి మహిళ డిగ్రీ కళాశాల అదేవిధంగా వెదురుకుప్ప ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులను మంజూరు చేశారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఎంతో అవసరమైన నూరు పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌తో పాటు, వేయి ఎకరాల విస్తీర్ణంలో ఎలక్ట్రానిక్, కార్, సెల్‌ఫోన్ తదితర విడిభాగాలు తయారు చేయుటకు పలు కంపెనీలను నియోజకవర్గంలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. అదేవిధంగా నియోజకవర్గాన్ని జిల్లాలోని నెంబర్‌వన్ నియోజకవర్గంగా మారుస్తానని తెలిపారు. బెంగళూరు టు తర్చూరు రోడ్డుఎక్స్‌ప్రెస్ హైవే కలిగి ఉండటం మనకు అదృష్టమన్నారు.

ఈ హైవే కారణంగానే నేడు మనకు పరిశ్రమలు రానున్నాయనిగా సభాముఖంగా తెలిపా రు. ఈ పరిశ్రమల ఏర్పాటుకు సీఎంకు ప్రణాళికంగా నివేది స్తానని చెప్పారు. కార్యకర్తలు గాని ప్రజలు గాని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నా వాట్సాప్ నంబర్‌కి సమస్యలు తెలియపరిస్తే అప్పటికప్పుడే పరిష్కరిస్తామన్నారు. కార్యకర్తలు నాయకులు 2028లో కూడా చంద్రబాబుని సీఎం చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు రాజశేఖర్ నాయుడు శ్రీధర్ యాదవ్ గుండయ్య నిరంజన్ రెడ్డి సూరి రెడ్డి భాస్కర్ నాయుడు చంద్ర రెడ్డి కుమార్ లోకేష్ జీవన్ గురునాథంలు పాల్గొన్నారు.



# రైతుల సమస్యల పరిష్కారానికే మీ భూమి - మీ హక్కు

## రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రైతుల సమస్యల పరిష్కారానికి "మీ భూమి-మీ హక్కు" రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్, చంద్రగిరి మండలంలోని పుదిపట్ల సచివాలయంలో, ఏం.కొంగరవారిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నానికి కూటమిపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నారు. మీరు ఏ మంచి నైతే కోరుకుని ఆశీర్వదించారో, దానిని నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనుక్షణం మీ అందరి మంచి




కోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. 'మీ భూమి-మీ హక్కు' నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్ -2024ను ప్రవేశపెట్టామని, దీనికి కొనసాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతులకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని, ప్రతీ కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా, ఒక ఆస్తి,ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. ఈ క్రమంలోనే రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే స్థానిక నాయకులు, గ్రామస్తులను, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్మశాన వాటిక, రహదారి, కాలవలు, నేషనల్ హైవే అథారిటీవాళ్లు ఆరు రోడ్ల విస్తరణలో భాగంగా ఇప్పటివరకు బాధితులకు నష్టపరిహారం ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. సత్వరమే పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు దిశా నిదేశం చేశారు. అనంతరం రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన గ్రామ ప్రజలు వద్దనుండి విన్నతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రతిభావంతులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : డిఆర్ఓ



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు వెళ్లాలని డి ఆర్ ఓ నరసింహులు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు విభిన్న ప్రతిభావంతుల వృద్ధులు, హిజ్రాల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు ఇతరుల మీద ఆధారపడకుండా వారి స్వయం కృషితో జీవించాలనేదే ప్రభుత్వ య్నొక్క ఆశయమని ఇందుకోసం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, జిల్లా యంత్రాంగం తరపున విభిన్న ప్రతిభావంతులకు అన్ని సదుపాయాలను అందించడం జరుగుతుందని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో కూడా ప్రతిభావంతులు ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని మీ అందరికీ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. విభిన్న ప్రతిభవంతులు శాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ.. విభన్న ప్రతిభావంతుల సమిష్టి , స్థిరమైన భవిష్యత్తు కోసం మరియు వైకల్యం ఉన్న వారి నాయకత్వాలను విస్తరించడం వారికి జీవన ప్రమానాలను మెరుగు పరచడంకోసం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో మనకు ముందుగా కనిపించే వైకల్యం కళ్ళు, కాళ్లు, చేతులు లేకపోవడం వంటి వారే కాకుండా శారీరిక, మానసిక వైకల్యం కలిగిన వారు, దృష్టి వైకల్యం, వినికిడి లోపం మానసిక ఆరోగ్యం, తల సేమియా వంటి తదితర 21 రకాల విభిన్న ప్రతిభావంతులు గుర్తించడం జరిగిందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు తమ ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల చదువులో మరియు కొన్నిసార్లు పనిలో కూడా సమాన అవకాశాలు వారి సామర్థ్యం మేరకు లేకపోవడంతో ఎంతో మంది బాధపడుతున్నారని ఇది వారి జీవనశైలితోపాటు శారీరిక శ్రేయస్సును కూడా ప్రభావతం చేస్తుందని అన్నారు. వారి సమస్యల గురించి ప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారికి అనుకూల ప్రదేశంగా మార్చడానికి ఇటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు వీరి సంక్షేమం కోసం కొత్త పథకాలను అమలు చేసి వారు ఆర్థిక భరోసాకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి ఈ కార్యక్రమాలు చేయూతనిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి తెలియచేయడం వలన వారి సంక్షేమం కోసం ప్రభుత్వము అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ లీడర్లు మాధవ, మురళి, సుబ్రమణ్యం, రెడ్డెప్ప, విజయ లక్ష్మీ, సుబ్రమణ్యం రెడ్డి, పద్మజ, విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్ థామస్ పర్యటన



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాల్లో ఆదివారం పర్యటించనున్నరు. కార్వేటి నగరం మండలం టి కే యం పేట రాజుల కండ్రిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన రోడ్డును ప్రారంభించనున్నారు వెదురుకుప్పం మండలం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నారాయణాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించనున్న మెడికల్ క్యాంపులో ఎమ్మెల్యే థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉదయం 9.30గంటలకు పాల్గొనున్నారు. చిత్తూరులో ఉదయం 10 గంటలకు జరగనున్న డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

## కల్లూరులో తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం



**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని కల్లూరు పంచాయతీ నందలి ఎంపీపీ స్కూల్ నందు నిర్వహించిన మెగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలోను నిర్వహిస్తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.యం అన్నపూర్ణ రావు అన్నారు. తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీదనే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ యం. రామయ్య, దువ్వూరు విజయసర్పంచ్ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు యన్ సాయి ప్రసూన, పంచాయతీ కార్యదర్శి సి హెచ్ సురేష్ బాబు మరియు పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

## నేడు ప్రభుత్వం విప్‌చే పలు ప్రారంభోత్సవాలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని టికేంపేట పంచాయతీలో రాజుల కంటిలో గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును, అదేవిధంగా టీ కేంపేట పంచాయతీలో నిర్మించిన సిమెంట్ రోడ్డును గంగాధర నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ప్రారంభోత్సవాలు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవాలకు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రకటనలో తెలిపారు.

## ప్రొఫెసర్ చెంగయ్యపై దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ చంగయ్య పై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో మత విద్వేషాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, ఎస్సీ సెల్ చైర్మన్ శివ శంకర్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున శనివారం ఎస్వీ యూనివర్సిటీ విసి అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు లను కలసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయంలో మతాల ప్రస్తావన రావడం దారుణం అన్నారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ చెంగయ్యపై దాడి చేసి, ఆయన కారు ధ్వంసం చేసిన బజరంగ్ దళ్ కార్యకర్తలను అరెస్టు చేయాలని వెంటనే డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో అన్యమత ప్రచారాలు చేస్తున్న వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ సంస్థలు యూనివర్సిటీ వేదికగా మత కల్లోలాలు సృష్టించే అవకాశం ఉందని ఆరోపించారు. మతపరమైన సంస్థలను యూనివర్సిటీ లోపలికి రానివ్వకుండా నిషేధించాలని, బయట వ్యక్తులు యూనివర్సిటీ ప్రొఫెసర్ల మీద దాడి చేయడం వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులు కులాలకి ,మతాలకి అతీతంగా ఇక్కడ చదువుకుంటున్నారని, ఇక్కడ చదివినవార్లు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని, ఇలాంటి మతపరమైన సంఘటనలు జరగడం వల్ల యూనివర్సిటీ విద్యార్థుల్లో అలజడులు చలరేగి విద్యార్థుల మధ్య మత సంఘర్షణలకు దారి తీసే అవకాశం ఉందని వాళ్ళు వాపోయారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా తగిన భద్రతను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్వరూప నాయక్ ఎస్సీ సెల్ కన్వీనర్ నరేంద్ర, పరిశోధక విద్యార్థి అనిల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కుమార్, అశోక్, మోహన్ పాల్గొన్నారు.

## విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విద్యాలయాల్లో అమ్మాయిల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈఓ విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలో ఉన్న ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశం హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ పద్మ సునంద ముఖ్య అతిథిగా పాల్గొని బాల్యవివాహాలు జరగకూడదని, విద్యార్థి దశ నుండే అమ్మాయిల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు విన్నవించారు.మోక్ష విద్యార్థిని చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఒక తల్లి రేఖ విద్యార్థిని లీనా తల్లి పాఠశాల, ఉపాధ్యాయులు పనితీరు పై చేసిన ప్రసంగం కంట తడి పెట్టించింది. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ త్యాగరాజు అతని మిత్రుడు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ విజయ్ కుమార్ , దివాకర్, గ్రామ పెద్దలు వెంకటముని షామియానా తదితర వసతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, అరుణ కుమారి, నరేంద్ర కుమార్, గాయత్రి దేవి, రేఖ, బాబు, ఉమా శంకర్, సునీత, ద్రాక్షయని, వాసుదేవ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ చైర్మన్ సంధ్య రాణి, ఎంపీటీసీ ధనశేఖర్, సర్పంచ్ తులసి కృష్ణయ్య, కొఆప్టెడ్ మెంబర్ ముని సుందరం పిళ్ళై, యుగంధర్ నాయుడు మరియు ఉపాధ్యాయులు హరిత, మాలతి, సుమతీ, తిరుమల రాజు,సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డెల్లిబాబు, రాములు, రంజిత్ కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సేవా సంఘం ఏర్పాటు



**యాదమరి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ఉపాధి హామీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సేవా సంఘంను ఏర్పాటు చేసిన ట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బి.సునీల్ కుమార్ తెలిపారు. శనివారం చిత్తూరు జిల్లాలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సేవా సంఘం సమావేశమై కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు బి. సునీల్ కుమార్, అధ్యక్షులు కే. గుణశేఖర్, ఉపాధ్యక్షులు ఎస్. వాలే నాయక్, కార్యదర్శి టి. అన్నామలై ఉప కార్యదర్శి టి. అనూష, కోశాధికారి : ఎస్. విశ్వనాథ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు యన్. బాల, జి. కిరణ్ కుమార్, కే. పరమశివ, ఎస్. గౌతం కుమార్, ఆర్. కిరణ్ ప్రసాద్, కే. మునిరాజు, వై. బాలన్, ఎం. పరదేశి, ఏ. ఈశ్వరయ్య, కె. గోవిందరాజులు. చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సేవా సంఘంను 51 మందితో ఏర్పాటు చేయడం జరిగింది.

## పామ్ ఆయిల్ తోటల పెంపకంపై రైతులకు అవగాహన



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండ లంలో ఆయిల్‌పాల్ తోటలను, 3ఎఫ్ ఆయిల్‌పామ్ కంపెనీ ప్రైవేట్ (లి) ఆయిల్‌పామ్ కలెక్షన్ పాయింట్లను జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి క్షేత్రస్థాయి పరిశీలించారు. నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు పంపినికి అందుబాటులో వున్నాయి అని, ఉద్యన శాఖ ద్వారా National mission on edible oils -ఆయిల్‌పామ్ పథకం 2024-25 ఆర్థిక. క్రింద నూతన తోటలు వేసుకొనదలచిన రైతులకు ఉచితంగా ఆయిల్‌పామ్ మొక్కలను సరఫరా చేస్తామన్నారు. మరియు 1 నుండి 4 సంవత్సరాల వరకు అంతర పంట సాగు మరియు ఎరువులు మరియు పురుగుమందుల కొనుగోలు కొరకు హెక్టారుకు 10,500 రూపాయలు ప్రతి సంవత్సరానికి సబ్సిడీ ఇవ్వబడుతుంది అని తెలిపారు. సంబంధిత రైతి సేవా కేంద్రం నందు గల గ్రామ వ్యవసాయం లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ లేదా మండల ఉద్యాన అధికారి ద్వారా తగు రాయితీ కొరకు దరకాస్తు చేసుకోమని తెలిపినారు. ఆయిల్పామ్ చెట్లు 5వ సంవత్సరం నుండి ఎకరానికి 10-12 టన్నుల దిగుబడిని ఇస్తాయి. ప్రస్తుతం టన్నుకు కనీస మద్దతు ధర 19050 రూపాయలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7995086937. ఈ కార్యక్రమములో ఉద్యాన అధికారి గూడూరు- ఆర్ కార్తీక్, 3f ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్, గూడూరు - మణికంత పాలుగొన్నారు.



## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోండి

**వాకాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని కల్లూరు, కోడివాక గ్రామాలలో శనివారం తహశీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. రెవెన్యూ సదస్సులో కల్లూరు గ్రామంలోని భూ సమస్యల పరిష్కారం కోసం13 అర్జీలు వచ్చాయని, గృహ నివాస స్థలాల కోసం ఒకరు, సర్వే కోసం ఇద్దరూ అర్జీలు వచ్చాయని అన్నారు, అదేవిధంగా కోడివాక గ్రామాలలో భూ సమస్యల మీద 10 అర్జీలు వచ్చాయని వచ్చిన అర్జీలను ఆన్లైన్లో పొందుపరిచి పరిష్కరిస్తామని తాసిల్దార్ రామయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి తహశీల్దార్ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశా ఎట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూ సమస్యలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.కల్లూరు గ్రామ సర్పంచి దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ద్వారా భూ సమస్యలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు గ్రామంలో లేకున్నా రైతులు బయట ఉన్న అర్జీ రూపంలో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకాడు ఎంపీడీవో అన్నపూర్ణ రావు, సర్పంచి విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, మండల సర్వేయర్ శకుంతల, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వీఆర్వో అరుణ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలి : దొడ్ల కరుణాకర్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిన్నతనం నుంచి ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని చిత్తూరు పార్లమెంటు టీడీపీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకరరెడ్డి ఆకాంక్షించారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గుడ్ల కరుణాకర్ రెడ్డి నగర బహుమతిని అందజేశారు. ఈ మేరకు శనివారం తుమ్మలగుంట జడ్పీ హై స్కూల్లో 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభకనబరిచిన జె.అఖిలాండేశ్వరికి మొదటి బహుమతిగా రూ.3వేల, ఆర్.పవిత్రకు ద్వితీయ బహుమతిగా రూ.2500, పి.కార్తికేయకు తృతీయ బహుమతిగా రూ.2 వేల రూపాయలు నగదు అందజేసారు. అలాగే 2023-24 విద్యా సంవత్సరం పదిలో ప్రతిభకనబరిచిన జి.మోహన్, నాగూరు లిఖితకు ప్రథమ బహుమతిగా ఒక్కొక్కరికి రూ.3 వేలు, కాలతూరు ఇందుకు ద్వితీయ బహుమతిగా రూ.2500 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమోంటోలను అందజేసి, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం దొడ్ల కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తుమ్మలగుంట ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభకనబరిన విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు తనవంతు నగదు సాయం అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అంతకమునుపు విద్యార్థుల తల్లిదండ్రులకు రంగవల్లికల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ అధ్యక్షులు కమల, టీడీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాముల మిట్ట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శనివారం 2024 సంవత్సరంలో మెగా పేరెంట్స్ మీట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలను నిర్వహించి ఆ పోటీల్లో విజేతలైన మహిళలకు చీరలను మరియు గిఫ్ట్ లను అందించారు. టగ్ ఆఫ్ ఫర్ పోటీలో పాల్గొన్నటువంటి తండ్రులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమం పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మునిరాజా, వైస్ చైర్మన్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు శ్రీ చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు వీరితోపాటు పేరెంట్స్ అందరు హాజరై పాఠశాల అభివృద్ధిలో తమ వంతు బాధ్యత వహిస్తామని తెలియజేశారు స్కూల్ హెడ్మాస్టర్ షేక్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థి యొక్క అభివృద్ధి లో పేరెంట్స్ టీచర్స్ కమిటీ భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రభుత్వం విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన హెూలిస్టిక్ డెవలప్మెంట్ ప్రోగ్రెస్ కార్డులను పేరెంట్స్ కమిటీ ద్వారా విద్యార్థులకు అందించారు. పేరెంట్స్ కి మధ్యాహ్నం ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేసి పాఠశాలల్లో ఇచ్చేటువంటి రాగిజావ, చిక్కి, భోజనాన్ని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా వడ్డించారు.

## పెంపుడు కుక్కను అతి దారుణంగా చంపిన యువకులు

**- వారిని వెంటనే శిక్షించాలని కుక్క యజమాని డిమాండ్**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో దారుణం జరిగింది. విశ్వాసానికి ప్రతీకగా భావించే కుక్కను ఇద్దరు యువకులు దారుణంగా చంపడం కలకలం రేపింది. తిరుపతిలోని స్కావెంజర్స్ కాలనీలో నివాసం ఉంటున్న లావణ్య గత కొంతకాలంగా ల్యాబ్ జాతికి చెందిన ఓ కుక్కను పెంచుకుంతోంది. రోజులాగే శుక్రవారం పిల్లలను ఇంట్లో వదిలి, తల్లిదండ్రులు డ్యూటీకి వెళ్లారు. కొంతసేపటికి పిల్లలు, తల్లి లావణ్యకి ఫోన్ చేశారు. ఇంట్లోని పెంపుడు కుక్క అరుస్తోందని, న్యూసెన్స్‌గా భావించి, పక్కింటి శివ, సాయికుమార్ అనే ఇద్దరు యువకులు కొడవలితో కుక్కను నరికి చంపారని భయంతో చెప్పారు. సమాచారం తెలుసుకున్న లావణ్య ఇంటికి చేరుకునేలోపు కుక్క కత్తి ఘాట్లకు గుర్రై,రక్తపు మడుగులో పడి ఉంది. అప్పటికే కుక్క మృతి చెందడంతో, ఈస్ట్ పోలీస్ లకు ఫిర్యాదు చేసింది. కుక్క తండ్రి పేరు ఏమిటి, కుక్కను హత్య చేస్తే, కేసా...అంటూ ఎస్.ఐ తమను హేళనగా మాట్లాడారని లావణ్య వాపోయింది. కుక్కను కొడవళితో పిల్ల ముందే, హతమార్చిన నిందితులను అరెస్ట్ చేయాలని, పెంపుడు కుక్క యజమాని లావణ్య డిమాండ్ చేశారు. మూగ జీవి పట్ల కనికరం లేకుండా, మృగంలా ప్రవర్తించిన నిందితులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



## వన వేణుగోపాల స్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డి పల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం అభిషేకపూజలు చేశారు. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేక పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం చేసిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు పునాది - జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అన్ని పాటశాలల్లో ఉపాధ్యాయ-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పేడులో ప్రభుత్వ హై స్కూల్. శ్రీకాళహస్తి మండలం బొక్కిశంపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో హెడ్ మాస్టర్ల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్య రంగానికి పెద్ద పేట వేస్తున్నామని. ప్రతి ఒక్క ప్రభుత్వ పాటశాల రానున్న 5 సంల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాటశాలల్లో సౌకర్యాలు మెరుగు పరుస్తామని. గత ప్రభుత్వం నాడు- నేడు పేరుతో స్కూల్ బ్యాగుల, షూలు ఇతర వాటిల్లో కూడా డబ్బులు దండుకున్నారని, ట్యాబ్‌ల పేరుతో వందల కోట్లు దోచుకున్నారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు. పిల్లల పట్ల శ్రద్ద వహించి చెడు వ్యసనాలు బారిన పడకుండా పిల్లలను జాగ్రత్త పరచాలని. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్లలో పలు సమస్యలు వినుత కోటా దృష్టికి ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.

**ఏర్పేడు హై స్కూల్‌లో సమస్యలు...**

స్కూల్ కాంపౌండ్ కి గేటు లేదు. స్కూల్ లో బాత్ రూములు లేవు. 425 మంది ఉన్న స్కూల్ కి అస్సలు బాత్రూములు నామమాత్రం గానే ఉన్నాయి. బాలికల జూనియర్ కాలేజి ఉన్న స్కూల్ లో బాత్రూంలు లేవు. ఫ్యాన్లు లేవు. వర్షపు నీటిని క్లాస్ రూమ్ గదుల్లో నీళ్ళు లీకేజి. మధ్యాహ్న భోజనానికి డైనింగ్ హాల్ సౌకర్యం లేదు. వంట గది లేదు. శ్రీకాళహస్తి మండలం, బొక్కిశంపాలెం గ్రామంలోని ప్రాథమిక పాటశాల లో సమస్యలు. స్కూల్ కి కాంపౌండ్ నిర్మాణం పూర్తి చెయ్యలేదు. స్కూల్ లో వంట గది లేదు. ఈ సమస్యలన్నీ జిల్లా కలెక్టర్ కి దృష్టికి. మంత్రి నారా లోకేష్ దృష్టికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన తల్లి దండ్రులకు వినుత కోటా చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు, ఏర్పేడు హై స్కూల్ కమిటీ చైర్మన్ సురేంద్ర, బొక్కిశంపాలెం స్కూల్ చైర్మన్ అమ్ములు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## నవ వధువుకు మంగళసూత్రం చీర, సారె అందజేత

**వాకాడు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ కోదండ రామాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన శ్రీనివాసుల లక్ష్మీ గాయత్రి అనే నవవధువుకు ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ,లావణ్య,మధు కిరణ్ రెడ్డిల కుటుంబ సభ్యులు 40 వేల రూపాయల విలువచేసే మంగళసూత్రం, పసుపు, కుంకుమ, చీరె, సారెలను మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు



దామోదరరెడ్డి,సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతులమీదుగా వధువు తల్లిదండ్రులు శ్రీనివాసుల నాగరాజాచార్యులు, సాయి కృష్ణ వేణిలకు అందజేశారు. ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను చేస్తుందని అందులో భాగంగా శనివారం ఆర్థికంగా వెనుకబడిన ఆడబిడ్డకు వివాహ సందర్భంగా వివాహ క్రతువులో ప్రధానమైనటువంటి మంగళసూత్రం, పసుపు, కుంకుమ, చీర, సారెలను ఇంటి ఆడబిడ్డకు ఇచ్చినట్లుగా ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా దాతలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శ్రీనివాస యుగంధర్,శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి, పోలిపాటి శివకుమార్, మురికిపూడి శ్రీనివాస చక్రవర్తి, వాకాని కళ్యాణకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ సమావేశంలో రెడ్డివారి గురవారెడ్డి

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. విద్యాశాఖ నారా లోకేష్ బాబు సారధ్యంలో జరుగుతున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకొని మెగా పేరెంట్స్ డే కార్యక్రమం కార్యక్రమం రాష్ట్రంలో ఉన్నటువంటి 45 వేల పైచిలుకు స్కూళ్లలో ఒకేసారి 35 లక్షల మంది విద్యార్థులు సుమారు 70 లక్షలు మంది తల్లిదండ్రులు 1, 88,000 మంది ఉపాధ్యాయులు 50 వేల పైచిలుకు ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి సమావేశపరచడం ఇది ఒక చారిత్రాత్మ అయినటువంటి కార్యక్రమం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధనలు వారిని క్రీడలకు మెరుగైన శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకొని ఒక దృఢ సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ప్రభుత్వం మంత్రి లోకేష్ సారధ్యంలో కట్టుబడి ఉంది అన్నారు విద్య అనేది తల్లిదండ్రులు



ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు కృషితో మెరుగైన విద్యని అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తా ఉంది అన్నారు అదేవిధంగా రాజకీయాలకతీతంగా మెగాపేరెంట్స్ డే నిర్వహించడం ఒక స్ఫూర్తిదాయకం కూటమీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువ రెడ్డి. విద్యా కమిటీ అధ్యక్షులు తిరుపాల్రెడ్డి. ముని రాములు. రెడ్డి మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి. సుబ్రహ్మణ్య యాదవ్. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు. తల్లిదండ్రులు. అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక గ్రామ రెవెన్యూ సదస్సు

**ఓజిలి, మేజర్ న్యూస్:** గ్రామాల్లో నెలకొన్న భూ కొలతల్లోని తేడాలు, సర్వే నెంబర్ల మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, ఈ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూములు పరాదినం వంటి వాటికి గ్రామంలోని పరిష్కరించేందుకు ఒక చక్కటి వేదిక గ్రామ రెవెన్యూ సదస్సు అని తెదేపా సీనియర్ నాయకుడు ధార అంకయ్య తెలిపారు. ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో శనివారం నాడు తెదేపా సీనియర్ నాయకుడు దార అంకయ్య ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ ఏ పద్మావతి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అనంతరం గ్రామంలోని



పలు రకాల సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లు నాగూర్ భాష, వంశీ, వీఆర్వో మస్తానయ్య, వీఆర్ఏ సాయి, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట

**- తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పెద్ద పేట వేస్తున్నారని తెలిపారు. శ్రీవెంకటేశ్వర ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి రెడ్డమ్మ అధ్యక్షతన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కూడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్ కు ఉపాధ్యాయ బృందం బ్యాండ్ వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి అతిథిగా 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ పాల్గొన్నారు. ముందుగా అతిథులను ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి పూజతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి రాజకీయాలలో పదవుల్లో రాణిస్తూ అభివృద్ధి చెందానని తెలియజేశారు. పిల్లల ఉన్నత విద్య కై మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు సమీక్షించి విద్యార్థుల చదువుల భవిష్యత్తకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిల్లల ఉన్నత చదువులు కోసం అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని తెలియజేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించేందుకు విద్యాశాఖ మంత్రి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు క్రీడలకు అవసరమైన పరికరాలకు కొంత నగదును తన వంతు సహాయంగా అందజేశారు. కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకుని కార్పొరేటర్ గా పనిచేస్తున్నానని, తన వంతు సహాయంగా పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీవారి సంకీర్తనతో పాటు విద్యార్థులు వివిధ సంగీత నాట్య ప్రదర్శన చేశారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరా చారి, డివిజన్ ఇంచార్జ్ రవిశంకర్ యాదవ్, కల్పన, టిటిడి సూపర్డెంట్ నరేంద్ర, ఎస్ఎంసి చైర్ పర్సన్ సురేఖ, ఆముదాల వెంకటేష్ పాల్గొన్నారు.

# చెంబేడులో ఘనంగా మెగా పేరెంట్స్ సమావేశం

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ, ఎస్సై**
**- కోలాహలంగా ముగ్గులు పోటీలు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాలు మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం కార్యక్రమంను విద్యాశాఖ కమిటీ చైర్మన్ పాలచూరు గిరి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మించల శంకరయ్య , స్థానిక ఎస్.ఐ కె.నాగరాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థుల యొక్క చదువులను ఉపాధ్యాయుల నడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తరచూ పాఠశాలకు వచ్చి పిల్లల యోగక్షేమాలు తెలుసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అలాగే దాతలను కలసి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలనీ తెలియజేశారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటి దగ్గర ప్రతి రోజు చదివించేలా వారికి సహకరించాలన్నారు.మధ్యాహ్న భోజనం పథకం మెనూ ప్రకారం సక్రమంగా ఉండాలని తెలియజేశారు.స్థానికు ఎస్సై కె. నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు పిల్లలలో నైతిక విలువలు బాగా ఉండేవని ప్రస్తుతం అవి తగ్గాయని తెలియజేస్తూ తమ పిల్లలు వ్యసనాలకు గురి కాకుండా వారినీ నిరంతరం గమనిస్తూ వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని 8,9, 10 వ తరగతి ఇంటర్ మీడియట్ విద్యార్థులను ప్రత్యేకంగా కలిసి చదువు పట్ల అవగాహన కలిగించి వ్యసనాలకు గురికాకుండా సూచనలను తెలియజేస్తూ, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు,తాడు లాగు ఆటలను పెట్టి గెలిచిన వారికి బహుమతులు అందించేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు,చెంబేడు పి.హెచ్.సి వైద్యాదికారి పోలంరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి,స్థానిక నాయకులు మల్లి రెడ్డి, ముసిలిపేటి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయండి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలో గత రెండు వారాలుగా విష జ్వరాలు విపరీతంగా పెరిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలని పురపాలక శాఖ కమిషనర్ కు శనివారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ, ఇన్సాఫ్ నాయకులు మాట్లాడుతూ పట్టణంలో చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలు తీవ్రంగా ప్రబలి ప్రతి ఇంట్లో జ్వరపీడితులు ప్రబలుతున్నాయన్నారు. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కుక్కల బెడద కూడా తీవ్రంగా ఉందన్నారు. కుక్కలు గుంపులుగా చేరి పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై దాడి చేస్తున్నాయన్నారు. కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను కాపాడాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జనన ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం వలన బాధితులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. అలాగే భూగర్భ గ్యాస్ పైప్ లైన్ కోసం తవ్విన గుంతలను పలు చోట్ల పూడ్చలేదన్నారు. దీంతో వాహనదారులు రాకపోకల సమయంలో అవస్థలు పడుతున్నారన్నారు. పెద్ద మసీదువీధి, సత్రపువీధి, సాధుపేట సెంటర్ తదితర ప్రాంతాల్లో గుంతల వలన నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఆయా సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫాగింగ్ మెషీన్లు కొనుగోలు చేశామని, రెండు, మూడు రోజుల్లో పట్టణంలో ఫాగింగ్ చేస్తామన్నారు. కుక్కల బెడదను వారం రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎంబేటి చంద్రయ్య, ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ఇన్సాఫ్ ఏపీ స్టేట్ డిప్యూటీ సెక్రటరీ షేక్ జమాలుల్లా, నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఇలియాజ్ (మున్నా), ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, యశ్వంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జిఓ ప్రకారం ఉద్యోగ అవకాశం కల్పించాలి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** గూడూరు డిపో ఎదుట శనివారం అక్రమ సస్పెన్స్ లను రద్దు చేయాలని కోరుతూ ఎస్.డబ్ల్యూ. ఎఫ్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం డిపో ప్రచార కార్యదర్శి రఘురా మయ్య ఆధ్వర్యంలో మూడవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్ర మంలో సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు ఎం. శేషయ్య మాట్లాడుతూ 1/2019 సర్కులర్ ప్రకారం ఎస్. డబ్ల్యు.ఎఫ్. సభ్యులను సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదని, పై సర్కులర్ ప్రకారం వాళ్ళకి ఉద్యోగ అవకాసం కల్పించి విచారణ నిమిత్తం ఆదేశించాలని, కొంతమందికి ఆ సర్కులర్ ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించి, యస్.డబ్ల్యు.ఎఫ్ సభ్యుల విషయంలో న్యాయం చేయకపోవడం ఏకపక్ష నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అది మంచి పద్ధతి కాదని, డిపో మేనేజరు వెంటనే వారికి ఉద్యోగ అవకాశాలు కనిపించాలని, లేనియెడల భవిష్య త్తు లో ఆందోళనలను మరింతగా చేపట్టాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్. కార్యదర్శి డి. శ్రీధర్, అధ్యక్షులు రాము, ఎస్.ఎస్వి. కృష్ణ,కే.సురేంద్ర, కే. సుబ్రహ్మణ్యం, ఏ.సీనయ్య సందీప్, పి.కిరణ్ మహిళా కండక్టర్ రుక్మిణమ్మ, సిఐటియు నాయకులు యస్.సురేష్, చంద్రమోహన్, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీతమ్మ బడి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని వీరారెడ్డిపల్లి. మున్సిపల్ పాఠశాల. సీతమ్మ బడి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులతో కలసి వీరారెడ్డిపల్లి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు ఈ పాఠశాల 200 మంది విద్యార్థులతో వీరారెడ్డిపల్లి ప్రాంతంలో పేరుగాంచిన పాఠశాల అని, ఈ పాఠశాల భవనాన్ని గత 2 సంవత్సరాలు గా కొత్తగా నిర్మిస్తున్నందున తాత్కాలికంగా ఈ పాఠశాలను మాలవ్య నగర్ కు మార్చినందున, ఈ స్కూల్ లో విద్యార్థుల శాతం తగ్గిపోతుందని, ఇది చాలా బాధాకరమని ,ఈ స్కూల్ పూర్వ విద్యార్థిగా నా వంతు బాధ్యతగా ఈ సమస్యను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి ఈ స్కూలును త్వరితగతిన పూర్తి చేసి, ఈ స్కూల్ ను ఇదే ప్రాంతంలో ఉండేవిధంగా, భరల ఈ స్కూలు విద్యార్థులతో కళకళలాడేటట్లు నా వంతు కృషి చేస్తానని , దీనికి పూర్వ విద్యార్థులు, ఆ ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని తెలియజేయడం జరిగింది. హెడ్మాస్టర్ తాళ్ళూరు మస్తానయ్య , పాఠశాల పూర్వ విద్యార్థులు వేల్పుల రమేష్ కుమార్, నూనె వాసు, పోబాక లక్ష్మి, శానంపూడి వేణు ,చింతల రాఘవయ్య, అంకయ్య, వెంకటేశ్వర్లు, మగ్గం రాజేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమం లో బాగంగా నరసింగరావు పేట MKPS మున్సిపల్ ప్రాథమిక పాఠశాల( సీతమ్మ బడి) లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి గుడ్ ఈవెనింగ్ నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మాజీ కౌన్సిలర్ బిల్లు చెంచురామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా విద్యాశాఖ మంత్రిగా లోకేష్ బాబు గారు టీచర్స్ పేరెంట్స్ పూర్వ విద్యార్థులతో కలిపి ఆత్మీయ సమావేశాన్ని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలని నిర్దేశించారని ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలు పాఠశాల నిర్వహణ పాఠశాలలోని స్థితిగతులు తెలుసుకొని వాటిని సరిదిద్ది ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల హాజర శాతాన్ని పెంచి నాణ్యమైన విద్యనందించాలని ఈ కార్యక్రమాన్ని వినూతనంగా చేపట్టడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో బీఈడీ చదివి పూర్తి ట్రైనింగ్ తీసుకుని విద్యా బోధన చేసే టీచర్లు ఉంటారని కనుక తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం మాజీ కౌన్సిలర్ బిల్లు చెంచురామయ్య, హెడ్మాస్టర్ హేమలత పూర్వ విద్యార్థులు హరిబాబు, శంకర్ నాయుడు కేశవ నాయుడు, ఛాన్ భాషా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## వార్మర్ ఫోటో థెరపీ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల సంరక్షణ కొరకు నియోనేటల్ రేడియంట్ వార్మర్ విత్ ఫోటో థెరపీ మిషన్ ను పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మిషన్ యొక్క పనితీరును డాక్టర్ మురళి ఎమ్మెల్యేకు వివరించారు. పుట్టిన శిశువులను సంరక్షించేందుకు ఈ మిషన్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తల్లి ప్రసవించిన తర్వాత శిశువును ఆరోగ్యవంతంగా సంరక్షించడానికి ఇంక్ బేటర్ అవసరమని మండల పత్రిక విలేకరుల దృష్టికి స్థానిక వైద్యాధికారి డాక్టర్ మురళి తీసుకురాగా స్పందించిన మండల విలేకరులు యువ నాయకులు సునీల్ రెడ్డి కి విషయం తెలియజేస్తే ప్రాథమిక వైద్యశాలకు అవసరమైన నియోనేటల్ రేడియంట్ వార్మర్ విత్ ఫోటో థెరపీ మిషన్ ను వితరణ చేశారు.ఇటువంటి మంచి కార్యక్రమానికి చేయూతని అందించిన మండల విలేకరులను దాత సునీల్ రెడ్డిని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అభినందించారు.కాగా మండలంలోని రాయలపేట రోడ్డు నుంచి బాలేపల్లి వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కూడా ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెద్దపంజాణి మండల పరిధిలో గల గ్రామాలకు పూర్తిగా రోడ్లను వేయిస్తున్నందుకు పలు గ్రామాల ప్రజలు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమాలలోఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనంద, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా కృష్ణారెడ్డి, శ్రీరాములుతో పాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రగతికి సహకరించండి : తహసీల్దారు మధుసూదనరావు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రులు సహకరించాలని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు శైలజ అధ్యక్షతన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దారు మధుసూదనరావు హాజర య్యారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనే ఉన్నతాశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమావేశాల వలన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య మంచి సంబంధాలు ఏర్పడుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఆసక్తి, ఆరోగ్యం, ఆశయం గురించి కూడా ఈ సమావేశాల ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందరం కలసి ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకో వాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ అర్చన దేవి, సర్పంచ్ మునెమ్మ, విద్యార్థుల తల్లిదం డ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.కాగా తొట్టంబేడు, లింగమనా యుడుపల్లి, కాసరం, బోనుపల్లి, గుండేలిగుంటతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మెగా పీటీఎం నిర్వహించారు.



## పిల్లల సమగ్ర అభివృద్ధికి సహకరించండి - ఎంఈవో సీహెచ్ భారతి



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తొట్టంబేడు మండల విద్యాశాఖాధికారిణి సీహెచ్ భారతి కోరుకున్నారు. తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈవో భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులనే ఏకం చేయాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.లరుణకుమారి మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. మనబడి-మన బాధ్యత అని గుర్తించాలన్నారు. పాఠశాల ఛైర్మన్ మునిచంద్రారెడ్డి మాట్లాడుతూ... ఒకప్పుడు పాఠశాలకు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం నడిచేవారని. అయితే నేడు మన ఊరికే బడి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ ఛైర్ పర్సన్ ఎ.మాతమ్మ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రోన్ తో దోమలపై దండయాత్ర

**- రిమోట్ కంట్రోల్‌తో దోమల మందును పిచికారి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట మేజర్ న్యూస్: సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో శనివారం ఇటీవల కురిసిన వర్షముల వల్ల లోతట్టు ప్రాంతంలో నీరు నిలిచిపోయిన చాలా ప్రాంతములలో జెసిబిల ద్వారా కచ్చా కాలువలు తవ్వించి నీరు నిలువ లేకుండా మున్సిపల్ కమిషనర్



చిన్నయ్య తగు చర్యలు చేపట్టారు. కాని కొన్ని ప్రాంతంలో నీరు పారుదల లేని కారణంగా అక్కడ దోమల వృద్ధి చెంది మలేరియా, చికెన్ గునియా మొదలగు సీజనల్ వ్యాధులు వ్యాపించు కారణంగా మున్సిపల్ కమిషనర్ ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు నీరు నిలిచిపోయిన ప్రాంతముల నందు మొట్టమొదటిసారిగా డ్రోన్ సహాయముతో రసాయనాలు పిచికారి చేయడం జరిగినది. ఈ కార్యక్రమము సూళ్లూరుపేట శాసనసభ్యులు డా "నెలవల విజయ శ్రీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఇకమీదట పట్టణంలో మరియు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలలో డ్రోన్ సహాయంతో రసాయనాలు పిచికారి చేసి దోమలపై దండయాత్ర చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి భావం పెంపుకే నగర సంకీర్తన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** భక్తులలో మరింత భక్తి భావం పెంపొందించేందుకు నగర సంకీర్తన చేపట్టినట్లు సంకీర్తన మండల



సభ్యులు మునిరత్నం ఆచారి, వెంకటాద్రి తెలిపారు. ఆధ్యాత్మిక నగరంలో ప్రజలలో భక్తి భావం మరింత పెరగాలని సంకల్పంతో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలి ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ఉదయం భజన మండలి కళాకారులు సాంప్రదాయ వస్త్రాలతో గోవిందరాజు స్వామి ఆలయం నుంచి నాలుగు మాడ వీధుల్లో నగర సంకీర్తన చేపట్టారు. నగర సంకీర్తన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, రాజశేఖరరెడ్డి, మునినాథ రెడ్డి, వాసుదేవరెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, వాసు, విజయ భాస్కర్ రెడ్డి, విక్రమ్ స్వామి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, మేకల గంగయ్య, మురళి రెడ్డి, బాబు, కళ్యాణి, జయమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

## పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు కృషి చేయాలి

**- తేదేపా సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు**




**ఓజిలి, మేజర్ న్యూస్:** పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు కృషి చేయాలని విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లల స్థితిగతులైన చదువు పట్ల, వ్యవహార శైలి, అభిరుచులు, క్రీడలు వంటి వాటిపై ఉపాధ్యాయుల యొక్క ఆధ్వర్యంలో తెలుసుకునేందుకే పి టి ఏం ముఖ్య ఉద్దేశమని తేదేపా సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు అన్నారు. శనివారం ఓజిలి మండలం లోని నగుటూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లం ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా? లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాల కు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతు న్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రు లు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు విద్యకు పెద్దపీట వేస్తున్నారని విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధర్మా నయుడు, ఉపాధ్యాయులు జి. గురునాథం,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా జి. నూరేషా

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ఆర్టీఐ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జిగా జి. నూరేషా ను నియమిస్తూ ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాదిరె రంగ సాయి రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆర్టీఐ విభాగంలో చట్ట పరిధిలో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇన్చార్జి జి.నూరేషా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. తనపై నమ్మకం వుంచిన రాష్ట్ర అధ్యక్షులు మాదిరె రంగసాయి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

